


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 06-10-2025 పేజీలు : 15


## తొలిసారిగా విశాఖ పోర్ట్ కు గ్యాస్ కార్గో నౌక "శివాలిక్" రాక




**విశాఖపట్నం, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:**

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యాజమాన్యం కిందకు వచ్చిన వీఎల్జీసీ (వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్) నౌక దేశంలోనే తొలిసారిగా విశాఖపట్నం పోర్ట్ కు వస్తున్న సందర్భంగా కేంద్ర పోర్టులు నౌక మరియు జలరవాణా శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ విశాఖలో ఘనంగా స్వాగతం పలకనున్నారు. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇటీవల 2025 సెప్టెంబర్ 10న "శివాలిక్" నౌకను భారత జెండా కింద నమోదు చేసుకుని స్వాధీనం చేసుకుంది. భారత సముద్ర రవాణా రంగంలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తోంది. భారత యాజమాన్యం మరియు భారత జెండా కింద నడుస్తున్న ఈ నౌక, విశాఖపట్నం పోర్ట్‌కు తన తొలి ప్రయాణంలో ఎల్ పీ జీ సరుకును తీసుకురానుంది.

తరువాయి 2లో

## యారాడ బీచ్ లో విదేశీయుడు మృతి..



**●ఆర్కే బీచ్ లో మరో ఘటన..**

**●ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు యువకులు..**

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

యారాడ బీచ్ లో సరదాగా గడుపుదామని వచ్చిన విదేశీయులకు అది వారికి విషాద ఘటనగా మారింది. ఈ ఘటనలో ఒక విదేశీయుడు మృతి చెందగా, మరొకరి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆదివారం మధ్యాహ్నం సమయంలో 16 మంది విదేశీయులు యారాడ బీచ్ లో సరదాగా గడిపేందుకు రావడం జరిగింది. వీరిలో ఇటాలియన్లు, రష్యన్లు ఉన్నారు. వీరంతా షిప్ యార్డ్ కంపెనీలో పని చేస్తున్నారు. మత్తుగా మద్యం సేవించి సముద్రంలో ఈత కొట్టేందుకు సిద్ధమవుతున్న ఈ 16 మందిని అక్కడే ఉన్న

తరువాయి 2వ పేజీలో

## కురుపాం విద్యార్థినిలకు మెరుగైన వైద్య సేవలు




## దీపావళి పేలుడు పదార్థాల నిల్వలపై దాడులు..

**⇨మెరుపు దాడులు చేస్తున్న టాస్కోర్స్**

**⇨పోలీసుల అదుపులో ఐదుగురు వ్యక్తులు**

**⇨నిల్వ ఉంచిన బాణాసంచా స్వాధీనం**



(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

దీపావళి పండుగ దగ్గర పడటంతో వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో బాణాసంచా నగరానికి తరలించి భారీగా నిల్వలు ఉంచుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బాణాసంచా తరలించడమే కాకుండా వాటిని భారీగా నిలువ చేయడం పై పోలీసులు నిఘా పెట్టారు.

ఒకే చోట పెద్ద మొత్తంలో బాణాసంచ నిలువ చేస్తే అక్కడ జరగరానిది ఏదైనా జరిగితే భారీగా ఆస్తి నష్టంతోపాటు ప్రాణ నష్టం కూడా సంభవించే అవకాశం ఉంది.

తరువాయి 2వ పేజీలో

## క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టం కావాలి

### కురసాల కన్నబాబు




**ఆనందపురం, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం పెద్దిపాలెం లో గల చెన్నా ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మరియు

తరువాయి 2వ పేజీలో

## ఆక్రమణలు స్వయంగా తొలగించుకోండి

**✦ వీధి విక్రయదారుల సౌలభ్యం దిశగా జీవీఎంసీ చర్యలు**

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖ నగర ప్రజలు , వాహనదారుల రాకపోకలు సాఫీగా సాగేందుకు జీవీఎంసీ రక్షణ చర్యలు అమలు చేస్తోందని, ఆ దిశగా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ మరియు యూసీడీ విభాగాలు సంయుక్తంగా కార్యచరణ చేపట్టిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి,వి రమణమూర్తి, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ ప్రస్తుతం రెండు ప్రధాన అంశాలపై చర్యలను

తరువాయి 6వ పేజీలో

సూర్య

సోమవారం 06 అక్టోబర్ 2025

# యారాడ బీచ్ లో విదేశీయుడు మృతి..

**మొదటిపేజీ తరువాయి**

జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ వారించారు. మీ పరిస్థితి బాగోలేదని, ఇటువంటి సమయంలో సముద్రంలోకి దిగి ఈత కొట్టడం సరి కాదని వారించారు. ప్రాణాలకు ప్రమాదమని హెచ్చరించారు. అయినప్పటికీ ఆ విదేశీయులు వీరి మాటను పట్టించుకోకుండా సముద్రంలో ఈత కొట్టేందుకు లోపలికి వెళ్లారు. సరదాగా కాసేపు అలా గడిపారు. ఆ కాసేపటి తర్వాత ఉవ్వెత్తిన ఎగిసిపడిన ఓ భారీ అల ముగ్గురు విదేశీయులను సముద్రం లోపలికి లాక్కుని వెళ్లిపోయింది. ఆ తీరంలోనే ఉన్న జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ లోవరాజు, శ్రీను, వెంకటేష్ వెంటనే స్పందించి సముద్రంలోకి దిగారు. ఆ ముగ్గురు విదేశీయులు కూడా మరింత లోతుగా వెళ్లిపోవడంతో కెరటాలు వారిద్దరిని



బాగా లోపలికి తీసుకుని వెళ్లిపోయాయి. ఈ ముగ్గురు లైఫ్ గార్డ్స్ ప్రాణాలకు తెగించి సముద్రంలో మునిగిపోతున్న ఆ ముగ్గురు విదేశీయులను కాపాడి ఒడ్డుకు తీసుకొని వచ్చారు. ఇద్దరు ప్రాణాలతో బయటపడగా, ఒకరు మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతి చెందిన రష్యన్ వ్యక్తి సెర్గి (56) గా పోలీసులు నిర్ధారించారు. అయితే ప్రాణాలతో బయటపడిన ఒక వ్యక్తి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అతనిని ప్రథమ చికిత్స కోసం స్థానిక హాస్పిటల్ కు తరలించినట్టు తెలిసింది.

**ఆర్కే బీచ్ లో మరో ఘటన..**

**ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు యువకులు..**

ఆదివారం సాయంత్రం గాజువాక మింది ప్రాంతానికి చెందిన ఐదుగురు యువకులు ఆర్కే బీచ్ కు సందర్శన నిమిత్తం వచ్చి, సముద్రంలో స్నానం చేస్తుండగా అందులో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. భారీగా ఎగిసిపోయిన కెరటాలకు సముద్రం లోపల కొట్టుకుపోతున్న వారిని గమనించిన మెరైన్ పోలీసు సిబ్బంది, జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ లచ్చన్న వెంటనే సముద్రంలోకి వెళ్లి లోపలికి కొట్టుకుపోతున్న కిలారి సిద్దు (18), అకిరి చరణ్(18) లను కాపాడి ఒడ్డుకి తీసుకువచ్చారు. వారిలో కిలారి సిద్దు ఆరోగ్యం నిలకడగా ఉండగా చరణ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అతనికి ఫస్ట్ ఎయిడ్ చేసి అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించారు.

# క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టం కావాలి

**మొదటిపేజీ తరువాయి**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్సార్సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుండి పార్టీని పటిష్టం చేయాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు. పార్టీ క్యాడర్ అంతా సమైక్యంగా ఉండి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అందరూ ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా ప్రాబల్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ ముఖ్య సమావేశంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్,జిల్లా పార్టీ అధ్యక్షులు,భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), గుడివాడ అమర్నాథ్ కీలక అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు,నియోజకవర్గాల సమన్వయకర్తలు కోఆర్డినేటర్లు,నియోజకవర్గాల పరిశీలకులు మరియు కీలక నాయకులు పాల్గొన్నారు.

# దీపావళి పేలుడు పదార్థాల నిల్వల పై దాడులు..

**మొదటిపేజీ తరువాయి**

వ్యాపారులు అవేవీ పట్టించుకోకుండా ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. ఇతర జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అక్రమ రవాణా మార్గం ద్వారా విశాఖ నగరానికి తరలిస్తున్నారు. నగర శివారు ప్రాంతాలలో బాణాసంచా నిల్వలు చేస్తున్నారు.విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో రంగంలోకి దిగిన టాస్క్ ఫోర్స్ విశాఖ మొత్తం జల్లెడ పడుతుంది.ఎక్కడకక్కడ ఆకస్మిక తనిఖీలు చేపడుతుంది. అనుమానితుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తుంది.ఎవరికైనా సందేహం ఉంటే వారిని అస్సలు వదలకుండా పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టి ప్రశ్నల వర్షం కురిపిస్తుంది. దీపావళి పండుగ దగ్గర పడుతూ ఉండటంతో వ్యాపారస్తులు ఇప్పటికే ఇతర ప్రాంతాలలో బాణాసంచా కోసం పెద్ద ఎత్తున ఆర్డర్ లు ఇవ్వడం జరిగింది.నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార లావదేవీలు కొనసాగిస్తున్న వ్యాపారులపై కొరడా ఝళిపించేందుకు పోలీసులు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో ఆదివారం దీపావళి పేలుడు పదార్థాల నిల్వలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపుదాడులు చేశారు.సిపి డా.శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు విశాఖ నగరంలోని పలు చోట్ల దీపావళి పేలుడు పదార్థాల నిల్వలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపుదాడులు నిర్వహించి,పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుని,ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని సంబంధిత పోలీసు స్టేషన్లకు వారిని అప్పగించారు.పోలీసులు దూకుడు పెంచడంతో వ్యాపారులు కూడా అప్రమత్తమయ్యారు. పోలీసులకు దొరకకుండా తమ వ్యాపార లావాదేవీలు నిర్వహించేందుకు వేరే మార్గాల వైపు మల్లుతున్నారు. కొందరి అధికారులను ప్రసన్నం చేసుకుని వారి ద్వారా ఇతర ప్రాంతాల నుంచి బాణాసంచా అక్రమ రవాణాన్ని కొనసాగిస్తున్నారు. భారీ ఎత్తున విశాఖ నగరానికి తరలిస్తున్నారు.

# సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు ప్రక్రియను తక్షణమే విరమించుకోవాలి

**- సిపిఐ డిమాండ్**



**పెదగంట్యాడ, అక్టోబర్ 5, మేజర్న్యూస్:** పెద గంట్యాడ శివారులో ఏర్పాటు కానున్న అదానీ సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు ప్రక్రియ ను తక్షణమే విరమించుకోవాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఆదివారం సాయంత్రం పెద గంట్యాడ కూడలిలో సిపిఐ నిరసన ప్రదర్శనను నిర్వహించింది . నిరసన ప్రదర్శనను ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే గంగవరం పోర్టు వల్ల కాలుష్యం ఎక్కు వ అయ్యిందని , సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ వల్ల కాలుష్యం బారీగా పెరిగే అవకాశం ఉందని అన్నారు . తక్షణమే సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు ప్రక్రియ ను విరమించుకోవాలని డిమాండ్ చేసారు. అనంతరం పెద గంట్యాడ ప్రధాన రహదారిలో ప్రచారాన్ని నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి , నాయకులు జి.ఆనంద్ , పల్లేటి పోలయ్య , కె .పోతయ్య , పెద పూడి దుర్గా రావు ,సోమేష్ ,టి. చంద్ర శేఖర్ ,పి.కృష్ణా రావు ,విల్లా పద్మ పాల్గొన్నారు.

# వి డి సి ఏ ఫస్ట్ డివిజన్ ఛాంపియన్ - ఐస్పాత్ క్రికెట్ క్లబ్

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 5, మేజర్న్యూస్:** విశాఖ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (వి డి సి ఏ ఆధ్వర్యంలో 2024-25 సీజన్‌కు సంబంధించిన వార్షిక బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ACA-VDCA స్టేడియం ప్యావిలియన్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీ శంక బ్రతా బాగ్చీ, ముఖ్య అతిథిగా హాజరై, ఆరు డివిజన్ల మరియు సంస్థల లీగ్‌ల విజేతలు, రన్నర్లకు ట్రోఫీలు మరియు మెమెంటోలు అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ, వి డి సి ఏ చేస్తున్న క్రీడాభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, పట్టుదల వంటి విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో





ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఐస్పాత్ క్రికెట్ క్లబ్, ఇది వి డి సి ఏ ఫస్ట్ డివిజన్ లీగ్ ఛాంపియన్‌గా నిలిచింది. జట్టు యొక్క స్థిరమైన ప్రదర్శనతో ఈ ప్రతిష్టాత్మక విజయం సాధించింది. క్లబ్ అధ్యక్షుడు శ్రీ నంబూరి శ్రీనివాసరాజు ట్రోఫీని సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ శంక బ్రతా బాగ్చీ గారి చేతులమీదుగా స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో సిటీ పోలీస్ క్రికెట్ జట్టు సంస్థల లీగ్ విజేతగా అవతరించింది. వి డి సి ఏ కార్యవర్గ సభ్యులు శ్రీ కె. పార్ధసారధి, శ్రీ డి.ఎస్. వర్మ, శ్రీ ఎస్.ఎస్.ఆర్.కె. ప్రసాద్, శ్రీ సుధాకర్, మరియు శ్రీ నంబూరి శ్రీనివాసరాజు హాజరై విజేతలను అభినందించారు.

# ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం...



**భీమునిపట్నం, అక్టోబర్ 5, మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన లో భాగంగా ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలను నిలబెడుతూ అర్హులైన వాళ్లందరికీ 15000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేసే కార్యక్రమాన్ని ఆదివారం తగరపువలస రెండవ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు తో ఆమె మాట్లాడుతూ మనరాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ హిట్ ప్లెక్సీకి ఆమె పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారిగా విశాఖ పోర్ట్ కు గ్యాస్ కార్గో నౌక “శివాలిక్”రాక

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా భారత గ్యాస్ లాజిస్టిక్స్ సామర్థ్యాలను మరింతగా బలోపేతం చేయడమే కాకుండా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో కీలక అడుగుగా నిలుస్తుంది. కార్యక్రమ ప్రాధాన్యం “శివాలిక్” నౌక భారత జెండా కింద దేశానికి ఇదే మొట్టమొదటిసారి రావడం – ఇది భారత షిప్పింగ్ రంగానికి గర్వకారణమైన ఘట్టం పోర్ట్స్, షిప్పింగ్.. వాటర్‌వేస్ మంత్రి స్వయంగా నౌక రాకకు స్వాగతం పలికి, అధికారులు మరియు సిబ్బందిని అభినందించడం ద్వారా ద్వారా భారత షిప్పింగ్ సంస్థల పట్ల ప్రభుత్వ ప్రాధాన్యతను సూచిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశం శక్తి రవాణా, సముద్ర భద్రత, మరియు ప్రపంచ వ్యాప్తంగా పోటీ సామర్థ్యాల్లో వేగంగా ఎదుగుతోందని చాటుతుంది. విశాఖపట్నం పర్యటనలో గౌరవ మంత్రి శాలీగ్రాంపురం లోని సాగరమాల కన్వెన్షన్ హాల్‌లో జరిగే బహిరంగ సమావేశంలో పాల్గొని, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులు పోర్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణా సామర్థ్యాల పెంపు, మరియు పర్యావరణహిత హరిత పోర్ట్ చర్యలను మారిటైమ్ ఇండియా విజన్ 2030కు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తాయి. కేంద్ర మంత్రి పర్యటన అలాగే “శివాలిక్” నౌక ప్రారంభం తూర్పు తీరంలో సముద్ర వాణిజ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, విశాఖపట్నం పోర్ట్‌ను శక్తి మరియు సరుకు రవాణాకు ప్రధాన ద్వారంగా నిలబెడుతుంది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఈ కార్యక్రమానికి సంబంధించి సమగ్ర ఏర్పాట్లు చేస్తోంది. మంత్రిత్వ శాఖ, ఎస్‌సిఐ, మరియు విపిఎ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# శివ కేశవ ఆలయం నిర్మాణాలు పక్కా అనుమతులతోనే జరుగుతున్నాయి

**ఆలయ సింగిల్ ట్రస్ట్ మెంబర్ సింగరాచార్యులు**
**తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు**



**భీమునిపట్నం, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** స్థానిక శివ కేశవ ఆలయం ప్రాంగణములో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ సింగిల్ ట్రస్ట్ మెంబర్ సింగరాచార్యులు మాట్లాడుతూ ఆలయం నిర్మాణాలు సంబంధిత అధికారులు అనుమతులతో చట్టపరమైన పద్ధతులతో చేస్తున్నామనీ, ఆదాయం లేని ఆలయాల విషయంలో దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి చేసుకోవచ్చునని 'గుడ్ విల్ ' అనే విధానంతో ఎండోమెంట్ చట్టంలో అవకాశం కల్పించిందని అయన వివరించారు. ఆలయంకు సంబంధించి దుకాణాలు శిథిలమైన పరిస్థితులలో ఉన్నాయని, ఆలయ ప్రాంగణంలో దుకాణాలు గతంలో టెండర్ పాడుకొన్నవారు జీ.వి.ఎం సీ నిబంధనలను అనుసరించి పునర్నిర్మాణం చేసుకొంటున్నారని ఆయన వివరించారు. దాతలు సహకారంతో ఆలయంలో ధ్వజస్తంభాలు నిర్మించామని, అనేక నిర్మాణాలు ఆలయం డ్యామేజ్ కాకుండా చేపట్టామని సంబంధిత పత్రాలను చూపించారు . ఆదాయం లేని పరిస్థితిలో కరెంట్ ఖర్చులు దుకాణాల అద్దెలతోనే కట్టుకొనే పరిస్థితిలో దుకాణాలు అద్దెకు తీసుకొన్నవారు వారే బాగుచేసుకుని అద్దెలు చెల్లిస్తున్నారని, ఇందులో పొరపాటు ఏమిటని సింగరాచారి సూటిగా ప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలను చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు పూర్తి వివరణ తెలియకుండా తమని బెదిరిస్తున్నారని ఆ బెదిరింపులకు భయపడమని ఆయన చెప్పారు. ఆలయం భూములు కాపాడేందుకు నిరంతరం తాము శ్రమిస్తున్నామని, ప్రాణాలు సైతం పణంగా పెట్టి పోరాటం చేస్తున్నామని అలాంటి తనపై కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఆలయం అభివృద్ధికి మాకు భీమిలి ప్రజల సహకారం ఉందని ఈ సందర్భంగా సింగరాచారి చెప్పారు.

# తర్లువాడ రైతుల భూమి పోరాటానికి సిపిఎం అండ

**- జీవనోపాధికి భూములే ఆధారం**

**- దళిత రైతుల ఆవేదన**



**ఆనందపురం, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లువాడ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ రైతులు తమ భూముల కోసం ఉద్యమం చేస్తున్నారు. సర్వే నంబర్లు 1, 71, 72, 74, 75, 35ల్లో ఉన్న భూములను ల్యాండ్ పూలింగ్ పేరుతో గూగుల్ టెక్ కంపెనీకి అప్పగించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రైతులు ఆరోపించారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఈ భూములను ఎస్సీ రైతులకు రెండు ఎకరాలు చొప్పున కేటాయించగా, అప్పటి నుంచి వారు జీడిమామిడి, సపోటా, నిమ్మ వంటి పంటలను సాగు చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల ప్రభుత్వం, అధికారులు రైతుల అనుమతి లేకుండా భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఈ పోరాటానికి సిపిఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ మద్దతు ప్రకటించింది. సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ రైతుల అనుమతి లేకుండా భూములను తీసుకోవడం చట్టవిరుద్ధం. 60 సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములపై రైతులకే హక్కు ఉంది. హైకోర్టు కూడా బలవంతపు స్వాధీనం చెల్లదని స్పష్టం చేసింది. సిపిఎం పార్టీ పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని, భూములను తీసుకుంటే మాకు జీవనోపాధి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జోన్ సహాయ కార్యదర్శి ఎస్. అప్పలనాయుడు, బాధిత 49 మంది రైతులు పాల్గొన్నారు.

**పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్**

# నాగోతి సూర్యప్రకాష్ కు ఆత్మీయ సత్కారం



**మధురవాడ, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్2 పరిధిలో అయ్యప్ప నగర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాష్ ను ఆదివారం పౌర సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాష్ మాట్లాడుతూ స్వర్గీయ మల్లువలస జగదీశ్వర రావు ను స్మరిస్తూ తనకు పౌర సంక్షేమ సంఘం తల్లివంటిదని ప్రజా సమస్యలను ఈ సంఘం ద్వారానే ఆయా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారమని సంఘం సభ్యులందరూ తమ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు సూర్య ప్రకాష్ కు నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎల్ ఎస్ నాయుడు, సీపీఐ నాయకులు మరుపిల్లి పైడిరాజు, మరియు సంఘం సభ్యులు బెల్లపు పాపారావు, శ్రీపాద వెంకటరమణ, పోలిశెట్టి నాగేశ్వరరావు, డా యస్ రమేష్ డా బి ఎన్ రావు, యమాల శంకరరావు, బయపల్లి సతీష్ కుమార్, టి మోహనరావు, తోట ఆశ, వానపల్లి ఈశ్వరరావు, సతీష్, కావ్యారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సన్యాసిరావు, కరీం నాగరాజు, జె పి రాజు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జివిఎంసి లో పీజీ ఆర్ ఎస్





**విశాఖపట్నం, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

**కురుపాం గురుకుల పాఠశాలకు చెందిన**

# ఇద్దరు విద్యార్థినులు మృతి బాధాకరం

**- పవన్ కళ్యాణ్**



**విశాఖ సిటీ అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** కురుపాంలోని బాలికల గురుకులంలోని విద్యార్థినులు అనారోగ్యానికి గురైన విషయం తెలిసి బాధపడ్డాను. అక్కడ నెలకొన్న పరిస్థితిపై జిల్లా అధికారులు, వైద్యుల నుంచి వివరాలు తీసుకున్నాను. అక్కడి పిల్లలు కామెర్లు, సంబంధిత లక్షణాలతో అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఇద్దరు విద్యార్థినులు వేర్వేరు రోజుల్లో ఇంటి దగ్గర ఒకరు, మరొకరు ఆసుపత్రిలో మృతి చెందినట్లు వివరించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. విశాఖపట్నం కేజీహెచ్ లో 37 మంది విద్యార్థినులకు చికిత్స అందిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులకు మెరుగైన చికిత్స అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుంది. అదనపు వైద్య, ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాలని అధికారులకు స్పష్టం చేయడమైనది. త్వరలో కురుపాం వెళ్ళి గురుకులంలో పరిస్థితిని పరిశీలిస్తాను.

# అదానీ కాలుష్య భూత సిమెంట్ కంపెనీ అడ్డుకుందాం

**- 10 లక్షల ప్రజల ప్రాణాలు కాపాడుదాం. రండి రండి పెద్ద ఎత్తున కదిలి రండి : సిపిఎం**




**గాజువాక, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:**ఈనెల 8వ తేదీన పెద గంట్యాడ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరగబోయే పబ్లిక్ హియరింగ్ తో సహా అదానీ సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదానీ సంస్థ చేసే కార్యకలాపాలను నిరోధించేందుకు పూనుకోవాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేసింది. ఆటో లో ఊరంతా తిరిగి ప్రచారం చెయ్యాలని ప్రజల చైతన్యం కోసం అవగాహన కల్పించాలని ఆదివారం పాత గాజువాక జంక్షన్లో సిపిఎం పార్టీ జెండా ఊపి ఆటో ప్రచారం కు నాంది పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ ఏర్పాటు వలన రసాయనాలు ,బూడిద, కాలుష్యం, మనలను ముంచుతుంది. మనం పీల్చే గాలి, పర్యావరణం, విషపూరితమవుతుందన్నారు. భూగర్భ జలాలు, బోర్లు, బావులు, తాగే నీరు, కలుషితమవుతాయి. భారీ వాహనాలు పెరిగి, ప్రమాదాలు, మరణాలు, పెరుగుతాయి. శబ్ద కాలుష్యం పెరిగి, ప్రజలకు వినికిడి శక్తి తగ్గిపోతుంది. ప్రశాంతత పోతుంది . క్యాన్సర్, శ్వాసకోశ, గుండెపోటు, మెదడు, కిడ్నీ, పక్షవాతం, గర్భ స్రావాలు, కళ్ళు, చెవి, గొంతు, చర్మం, కీళ్లు, షుగరు, బి.పి. వ్యాధులు పెరుగుతాయి. గంగవరం పోర్టుకు తోడు సిమెంట్ కంపెనీ వస్తే ప్రజలకు నరకమే శరణం. ఆదానీ కోసం పది లక్షల మంది ప్రజల ఆరోగ్యాలు బలవుతాయి ఇది నిజం అని స్థానిక గాజువాక, విశాఖ వెస్ట్ నియోజకవర్గ ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. ఎం. రాంబాబు, అయోధ్య రామయ్య, గొలగాని అప్పారావు, ఏ. సూకేశ్వరరావు, బంగారు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.




## ఉత్సవాల్లో హోంమంత్రి అనిత దింసా నృత్యం



**విజయనగరం, అక్టోబర్ 05, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లాలోని శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు ఇవాళ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత అమ్మవారిని దర్శించికోని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన దింసా నృత్యంలో హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మహిళలతో కలిసి పాల్గొన్నారు. కళాకారుల పులి వేషాలు, సాంప్రదాయ నృత్యాలు భక్తులను అలరించాయి. తరువాత విజయనగరం కోటలో హోంమంత్రి అనిత గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుని మర్యాదపూర్వకంగా కలసి, శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర, విజయనగరం ఉత్సవాలపై చర్చించారు.

## నవ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో కీలకం

### విశ్రాంతి ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, అక్టోబర్ 05: మేజర్ న్యూస్ :** నవ సమాజం నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో కీలకం అని ఎమ్మెల్యే ఆర్వీఎస్కెకె రంగారావు (బేబినాయన) కొనియాడారు. ఈ మేరకు ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గంలో ఉన్న విశ్రాంత ఉపాధ్యాయులను ఆదివారం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమసమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, ఉన్నత చదువులతో ఎందరినో మన దేశ అభివృద్ధి కోసం అందించారని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం గత నెలలో కొందరు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించడం జరిగిందని, వారిని కూడా సత్కరించే అవకాశం తనకి కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని ఉన్న ఉపాధ్యాయులు మరియు విశ్రాంత ఉపాధ్యాయులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని, వారికి ఎటువంటి సహాయం కావాలన్నా తాను అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, కర్రి సత్య నారాయణ, లచ్చుపతుల జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## రెల్లివలస విద్యార్థులను అభినందించిన మంత్రి కొండపల్లి

### - విద్యార్థులు తయారు చేసిన డ్రోన్లపై మంత్రి ప్రశంసలు



**పూసపాటిరేగ, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** విజయనగరం పైడితల్లమ్మ ఉత్సవాలలో రెల్లివలస విద్యార్థులకు అరుదైన గౌరవం దక్కింది. పాఠశాలకు చెందిన విద్యార్థులు డ్రోన్లను తయారు చేసి పైడితల్లమ్మ ఉత్సవాల్లో ప్రదర్శించారు. విద్యార్థుల తయారుచేసిన డ్రోన్లను పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎగ్జిబిషన్లో ఈ విద్యార్థులు తయారు చేసే ప్రదర్శించిన డ్రోన్లను చూసి అబ్బురపడ్డారు. డ్రోన్లను తయారు చేసే విధానం, డ్రోన్ వల్ల కలిగే ప్రయోజనాలను ఈ సందర్భంగా మంత్రి కొండపల్లికి విద్యార్థులు వివరించారు. విద్యార్థుల మేధాశక్తిని, వారు తయారు చేసే విధానాన్ని మెచ్చుకున్న మంత్రి కొండపల్లి ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని నూతన వస్తువులను తయారు చేసేందుకు తమ మేధాశక్తి మరింత తోడ్పడాలని ఈ సందర్భంగా విద్యార్థులను మంత్రి కొండపల్లి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు బలివాడ శంకర్రావు, పాఠశాల గైడ్స్ అమర్నాథ్, మోకాళ్ళ నాయుడు పాల్గొన్నారు.

## శోభాయమానంగా శోభాయాత్ర





**విజయనగరం, అక్టోబర్ 05, మేజర్ న్యూస్ :** జానపద కళలతో కనువిందు చేస్తూ, కళా రూపాలతో మైమరిపింప జేస్తూ, విచిత్ర వేషధారణలతో ఆకట్టుకుంటూ విజయనగర ఉత్సవ శోభాయాత్ర శోభాయమానంగా జరిగింది. విజయనగర ఉత్సవాల ప్రారంభానికి సంకేతంగా పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం ఉదయం మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కోట వద్ద ప్రముఖులు ఆసీనులై కళా రూపాలను తిలకించారు.

ఈ ర్యాలీలో స్వాగత శకటం, రోలర్ స్కేటరస్, పైడితల్లి అమ్మవారి కలశాలు, తప్పెటగుళ్లు, థింసా డాన్స్, పులి వేషాలు, విచిత్ర వేషాలు, రోలర్ స్కేటర్స్, ఆగమ పండితుల బృందం, విజయనగరం వైభవం, కేరళ వాయిద్యాలు, కర్ర సాము, అడుగుల బొమ్మలు, కొమ్మ కోయ డాన్స్, బిందెల డాన్స్, గరగల డాన్స్, చెక్క భజన, గంగిరెద్దులు, జముకుల బృందం, కాళీమాత డాన్స్, ఎన్సీసీ కాడేట్స్ మార్చ్, కోలాటం, క్రీడా సంఘాలు మరియు క్రీడాకారులు, అంగన్వాడి సిబ్బంది, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.., ఎస్.హెచ్.జి.గ్రూప్స్ తదితర బృందాలు ర్యాలీలో అలరించాయి. ఈ సందర్భంగా విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకొనేందుకు ఇటువంటి పండుగలు దోహదం చేస్తాయనున్నారు. నేటి తరానికి సంప్రదాయాలు, కళలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. జానపద కళలను, కళాకారులను ఆదుకునేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో అవసరం అని అన్నారు. పైడితల్లి అమ్మవారు జిల్లా ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, మార్క్ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగారురాజు, డిసిసిబి చైర్మెన్ కిమిడి నాగార్జున, జెసి ఎస్. సేథు మాధవన్ తదితర ప్రముఖులు, కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రహదారి సౌకర్యం కల్పించండి



**చీపురుపల్లి అక్టోబర్ 5 మేజర్ న్యూస్ :** రైల్వే, ఆర్అండ్బి అధికారులు సంయుక్తంగా పట్టణ ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు కోరారు. ఈ మేరకు ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజినీర్ ఎం.జేమ్స్, డిఈఈ రవి శేఖర్, ఏఈ మురళి బాబు, రైల్వే అధికారులు డి.ప్రకాష్ రావు, ఎస్ఎస్ఈ పీవీ రమేష్ తదితరులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో చీపురుపల్లి ఆర్ ఓబి నిర్మాణం జాప్యం వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ఆర్వోబి, సర్వీస్ రోడ్ను కూడా త్వరగా పూర్తి చేయాలని కళా వెంకటరావు ఆదేశించారు. ఆర్వోబి నిర్మాణంలో తాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపులను పునరుద్ధరణ చెయ్యాలని అధికారులను కోరారు.

## 6న గ్రీవెన్స్ రద్దు : కలెక్టర్

**విజయనగరం, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** శ్రీ పైడితల్లి అమ్మవారి తొలేళ్ల సంబరం, విజయనగరం ఉత్సవాల సందర్భంగా ఈనెల 6వ తేదీ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించాల్సిన పిజిఆర్ఎస్ (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. అర్జీ దారులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమం కూడా రద్దు చేసినట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్లు కప్పేస్తున్న పిచ్చి మొక్కలు

### తొలగించే నాథుడే లేడా అంటున్న ప్రయాణీకులు

### ఆ మలుపు ప్రమాదాలకు పిలుపు



**తెర్లాం, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు రోడ్లు రహదారుల్లో పిచ్చి మొక్కలు రోడ్లు కప్పేస్తున్నందున ప్రయాణీకులు పలు ప్రమాదాలకు గురవుతున్నామని ప్రయాణీకులు ఒక ప్రకటనలో తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్లు ఇరుప్రక్కల పిచ్చి మొక్కలు పెరిగి ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నా సమొక్కలు తొలగించే నాథుడే లేడా అంటూ చుక్కవలస చిన్నయ్య పేట పాముల వలస నేమలాం తదితర గ్రామాల ప్రయాణీకులు తమ ఆవేదనలు తెలిపారు. పెరు మాలి ఆర్.ఆర్.రోడ్డు నుంచి పాముల వలస నేమలాం మీదుగా ఉద్దవోలు పోవు ఆర్. అండ్ బి రోడ్డు ఇరుప్రక్కల పిచ్చి మొక్కలు పెరిగి రోడ్లు కప్పేస్తున్నాయని తద్వారా ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా పెరు మాలి నుంచి పోవు ఉద్దవోలు రోడ్డు మలుపులకు నిలయంగా మారుతోంది అని పెరు మాలి టవరు దాటిన తరువాత అనేక మలుపులు ఉండడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అందుకు మలుపులు దగ్గర హెచ్చరిక ల బోర్డు పెట్టాలని వారు సూచిస్తున్నారు. మరి ఆసూచనలు సంబంధిత అధికారులు స్పందిస్తారా .. లేదా అన్నది వేచి చూడాల్సిందే..!

# వరద ప్రాంతాల్లో సిరిపురం సుడిగాలి పర్యటన

**- కేంద్రప్రభుత్వం దృష్టికి నిధులు సమస్య**

**కొత్తూరు, అక్టోబర్ 05, మేజర్‌న్యూస్:** వంశధార నదికి రెండు రోజుల క్రితం వచ్చిన భారీ వరదలకు గురైన ప్రాంతాలను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆదివారం సుడిగాలి పర్యటించారు. కొత్తూరు మండలంలో వంశధార నది తీర ప్రాంత గ్రామాలైన కడుము మాకవరం, సిర్సువాడ, వసప, నివగాం, పొనుటూరు, కుద్దిగాం రెవిన్యూ, పొనుటూరు, పాతపాడు ఆకులతంపర వరద ప్రాంతాలను పరిశీలించారు. వంశధార కరకట్టలు లేకపోవడం వలన భారీ ఎత్తున రైతులకు తీవ్ర నష్టం జరిగిందని పలు గ్రామాల రైతులు బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు దృష్టికి తీసుకొని వచ్చారు.సుమారు పదివేల ఎకరాల విస్తీర్ణంలో పంటపొలాలు వరద ముంపుకు గురైందని ఆయన అన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు కరకట్టలు కోసం రైతులు భాగస్వామ్యం తో జెఏసి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 2018 లో అప్పటి ప్రభుత్వం కరకట్టలు మంజూరు చేసి పనులు ప్రారంభించిందని, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఇరవై ఐదు శాతం పనులు పూర్తి కానీ టెండర్లు రద్దు చేసిందన్నారు. రద్దు చేసిన తర్వాత ఐదు సంవత్సరాలు వంశధార కరకట్టలు నిర్మాణం చేపట్టక పోవడం తో వరదలకు భారీ నష్టం వాటిల్లిందని అయనన్నారు. అవసరమైతే కరకట్టల సమస్య కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని సిరిపురం వెల్లడించారు.వరద పరిస్థితి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు , జిల్లా కార్యదర్శి కె దమయంతి,మండరామ్మూర్తి ,వసప సర్పంచ్ వలు రౌతు ఆఫీసురావు, టంకాల వేణు,కొంచాడ ఇల్లం నాయుడు, సి హెచ్ నరసింహా మూర్తి,రేగేటి భాస్కరరావు, ఉక్కట్ల సత్య, వి శ్యామల , చంగల గిరి తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నీ వ్యాధితో మృతి చెందిన సొర్ర కర్రయ్య

**పలాస, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** కిడ్నీ మహమ్మారికి ఉద్దాన ప్రాంతమైన పలాస రూరల్ మండలం గురుదాసుపురం గ్రామానికి చెందిన జీడి రైతు సొర్ర కర్రయ్య (58) శనివారం రాత్రి కిడ్నీ వ్యాధితో మరణించారు. కొన్ని దశాబ్దాల పాటు ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ మహమ్మారి విలయతాండం చేస్తుంది. ఈ మహమ్మారికి కొన్ని వేలమంది మృత్యువాత పడగా,అనేక కుటుంబాల జీవితాల్లో అంధకారమైనాయి.ఈ నేపథ్యంలో ఈ ప్రాంత కిడ్నీ మహమ్మారి సమస్యలపై ప్రపంచానికి తెలియజేసేందుకు తొలిసారిగా యు డి ఎఫ్ పేరుతో ఒక ప్రజా సంఘాన్ని ఏర్పాటు చేసి,పాలకులకు ఈ సమస్య తీవ్రతను గుర్తు చేయడంలో రాష్ట్ర అసెంబ్లీ తో పాటు యావత్ ప్రపంచానికి తెలియజేయడంలో యుడిఎఫ్ అధ్యక్షుడైన సొర్ర రామారావు తోపాటు మరి కొంతమంది యువత చేసిన పోరాటాల ఫలితంగా పలాసలో కిడ్నీ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు మార్గదర్శకు లైనారు.నాడు చంద్రబాబు తోపాటు పవన్ కళ్యాణ్,వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి ఉద్దానం కిడ్నీ మహమ్మారి గురించి తీసుకువెళ్లడంలో యు డి ఎఫ్ చాలా కీలక పాత్ర పోషించింది. అయినప్పటికీ కిడ్నీ మహమ్మారికి యుడిఎఫ్ అధ్యక్షులు సొర్ర రామారావు కు పితృవియోగం కలిగింది.సొర్ర కర్రయ్య అకాల మరణంతో గురుదాసుపురం లో విషాదఛాయలు అలుముకున్నాయి.కిడ్నీ వ్యాధితో సొర్ర కర్రయ్య మృతి పట్ల రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.యు డి ఎఫ్ అధ్యక్షుడు సొర్ర రామారావు కు మాజీ మంత్రి అప్పలరాజు ఫోన్లో తమ సంతాపాన్ని తెలియజేశారు.అలాగే పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ యాదవ్,మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్,బాలిగాం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సొర్ర డిల్లేశ్వరరావు,అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,వైఎస్ఆర్సిపి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మడియా రామకృష్ణ,పలాస మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు,వైయస్సార్ ఉద్యాన వర్సిటీ పాలకమండలి పూర్వ సభ్యులు బత్తిన లక్ష్మణ్, జె టి ఆర్ యువసేన అధ్యక్షులు రెయ్యి నారాయణ,వజ్రపుకొత్తూరు ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, సరియాపల్లి సర్పంచ్ బత్తిన వెంకట్,వైసీపీ నేతలు దున్న హరికృష్ణ,బాలిగాం సర్పంచ్ తలగాన చంద్రశేఖర్,అగ్నికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు జుత్తు నీలకంఠం తదితరులు తమ సంతాపాన్ని తెలియజేశారు.






# నేడే స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డుల ప్రధానోత్సవం

**- జిల్లా స్థాయిలో 14 కేటగిరీలలో 46 అవార్డులు**

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, అక్టోబరు 5, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డుల ప్రధానోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదివారం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రెండు అవార్డులు వచ్చినట్లు చెప్పారు. ఇందులో స్వచ్ఛ్ హాస్టల్ కేటగిరీలలో ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల(గర్ల్స్) నేలబొంతు, శ్రీకాకుళం-1, స్వచ్ఛ్ SLF శ్రీ గౌరీ శంకర మహిళా సమాఖ్య, వార్డు నంబర్ 26, శ్రీకాకుళం-1, వచ్చినట్లు చెప్పారు. స్వచ్ఛ్ అవార్డులు జిల్లా స్థాయిలో 14 కేటగిరీలలో 46 అవార్డులు వచ్చాయన్నారు. ఇందులో ఉత్తమ స్వచ్ఛతా హరిత అంబాసిడర్లు-5, ఉత్తమ స్వచ్ఛతా యోధులు-5, స్వచ్ఛ్ అంగన్వాడీలు-5, స్వచ్ఛ్ బస్ స్టేషన్లు-1, స్వచ్ఛ్ ప్రభుత్వ కార్యాలయాలు-3, స్వచ్ఛ్ గ్రామ పంచాయతీలు-5, స్వచ్ఛ్ ఆసుపత్రులు-4, స్వచ్ఛ్ పరిశ్రమలు (పెద్ద/మెగా)-3, స్వచ్ఛ్ మునిసిపాలిటీలు-1, స్వచ్ఛ్ నివాస పాఠశాలలు-1, స్వచ్ఛ్ రైతు బజార్లు-1, స్వచ్ఛ్ పాఠశాలలు-5, స్వచ్ఛ్ SLFS-2, స్వచ్ఛ్ గ్రామ సంస్థలు-5 లకు అవార్డులు వచ్చినట్లు వివరించారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు జరుగుతోందన్నారు.



# ఉద్దానం వైపు పారిశ్రామికవేత్తలు చూసే స్థాయికి ఎదగాలి

**- విమానాశ్రయం నిర్మాణంతో విరివిగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు**

**- జిల్లా ప్రాజెక్టులను అడ్డుకొనే కుట్రలు చేసేవారికి బుద్ధి చెప్పాలి**

**: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**

**పలాస, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** ఉద్దానం వైపు పారిశ్రామికవేత్తలు చూసే స్థాయికి ఈ ప్రాంతం ఎదగాలని,అమరావతిలో ల్యాండ్ పోలింగ్ తరహాలో ఉద్దానం నిర్వాసితులకు కొంత భూమి కేటాయించడం జరుగుతుందని,విమానాశ్రయం నిర్మాణంతో స్థానికులకే విరివిగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని,జిల్లా ప్రాజెక్టులను అడ్డుకునే కుట్రలు చేసే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. పలాస రైల్వే ఇనిస్టిట్యూట్ లో పలాసలో నిర్మించ తలపెట్టిన విమానాశ్రయానికి సంబంధించి రైతులతో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా విమానాశ్రయ నిర్మాణ ప్రాంత వాసులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడారు.సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మందస మండలం బిడిమి మెట్టూరు చీపురుపల్లి బేతాళపురం లక్ష్మీపురం తదితర గ్రామాల నుంచి ప్రజలు పాల్గొని తమ వాదనలను వినిపించారు. అవగాహన సదస్సులో హాజరైన వారు ముక్తకంఠంతో తమ సమ్మతిని తెలిపారు. ఇదే నేపథ్యంలో తమ భూములకు అందించే రేటు విషయంలో స్థానికంగా ఉపాధి, శత శాతం భూమి కోల్పోయే వారికి అందించవలసిన అదనపు సహకారం వంటి విషయాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సర్వే విషయంలో కూడా ఏ గ్రామంలో ఎంత మేర భూమి అవసరం ఉన్నది అన్న విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలని రైతులకు కోరారు. గ్రామస్తుల వాదన నిశితంగా విన్న కేంద్ర మంత్రి వాటిని నమోదు చేసుకున్నారు.అనంతరం సదస్సులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికల తరువాత కూటమి సర్కార్ కు స్పష్టమైన మెజారిటీతో బాధ్యతలు అప్పజెప్పారని అదే స్థాయిలో ఎంపీలను ఎన్డీఏకు ఇవ్వడంతో కేంద్రమంత్రి పదవి తనకు వరించిందని అన్నారు.తనకు ఈ పదవి రావడంతో జిల్లా మొత్తం సంబరాలు చేసుకుంటే తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని రామ్మోహన్ నాయుడు ఆనందం వ్యక్తం చేశారు.తనకు కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామని,



అందులో మొదటి దశలో రాష్ట్రంలోని ఏడు పోర్టులను 14 చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు తో ఆలోచన చేశామని తెలిపారు. ఇదే సందర్భంలో శ్రీకాకుళంలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రితో చర్చించగా తనకు ఆలోచన ఎప్పటి నుంచో ఉందని చంద్రబాబు నాయుడు తెలపడం ఆనందం కలిగిందని అన్నారు.ఈ ఎయిర్ పోర్ట్ ను మూలపేట పోర్ట్ తో అనుసంధానం చేయడం ద్వారా మరింత జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని,పలాస పరిసర ప్రాంతాల్లో విమానాశ్రయ నిర్మాణానికి బీజం వేసినట్టు అవుతుందని తెలిపారు. తమకు పలాస లో విమానాశ్రయం నిర్మించాలన్న ఆలోచన తరువాత స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష విశేషంగా కృషి చేస్తున్నారని ఆమెకు కితాబిచ్చారు. ఎయిర్పోర్ట్ నిర్మాణ ఆలోచన ప్రాథమిక అంచనా మేరకే పలాసలో అని నిర్ణయం తీసుకున్నామని, పూర్తిస్థాయి సర్వే జరిగిన అనంతరం దాని భౌగోళిక స్వరూపం తెలిసే అవకాశం ఉందని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అధికారుల సర్వేకు తగిన తోడ్పాటు లభించడం లేదని, మొదటి అడుగుకు అవకాశం ఇవ్వలేదని, ప్రస్తుత పరిస్థితిని సమావేశంలో వివరించారు.స్థానిక రైతుల భూములు వారి నిర్ణయం లేకుండా ఎటువంటి నిర్ణయం తీసుకోబోమని అందరికీ అవగాహన కల్పించిన తరువాతే స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. జీడి కొబ్బరి సాగు చేసే స్థానిక రైతులు వారి పిల్లలను మరింత ఉన్నతంగా చదివించే ఆర్థిక తోడ్పాటు, భవిష్యత్తులో ఉపాధి, ఈ ఎయిర్పోర్ట్ ద్వారా చేరువ అవుతాయని తెలిపారు. వలసల జిల్లా అన్న పేరు రూపుమాపేల జిల్లా ప్రజల్లో మార్పు రావాలని తాను కోరుకుంటున్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అనుమానం ఉన్న రైతులు సమావేశానికి హాజరు కాలేదని వారికి కింజరాపు,గౌతు కుటుంబాలు హామీ ఇస్తున్నాయని వారిని పూర్తిగా ఆదుకుంటామని అందులో ఎటువంటి సంశయం లేదని రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.ఎయిర్ పోర్ట్ లో మొత్తం 140 శాఖలు ఉన్నాయని నడిపే పైలెట్ నుండి వాటి మెంటెయినెన్స్,పోర్టులో అమ్మే వస్తువుల వరకు అన్నీ ఉపాధి అవకాశాలుగా మారుతాయి అని అన్నారు. ఒక్క శంషాబాద్ విమానాశ్రయాన్ని నమ్ముకొని ఐదు లక్షల మందికి ఉద్యోగాలు లభించాలని తెలిపారు. భోగాపురం ఎయిర్పోర్ట్ అనౌన్స్మెంట్ తరువాత అక్కడ భూముల విలువ 20 నుంచి 30 రెట్లు పెరిగాయని స్పష్టం చేశారు. దేశంలో అనేక ఏర్పోర్టకు తాను వెళ్తే శ్రీకాకుళం వాళ్ళు ఎదురవుతున్నారని, అటువంటి వారు శ్రీకాకుళంలో విమానాశ్రయానికి స్వాగతిస్తున్నారని తెలిపారు.ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో 100 శాతం భూమిని కోల్పోయే వారికి, వారి బాధను తీర్చే విధంగా తిరిగి కొంత భూమిని అందించే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు.అన్ని పరిస్థితులు అనుకూలిస్తే ఈ ఐదేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆలోచన ఉందని విమానయాన శాఖ కూడా అందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. దేశంలో 543 మంది ఎంపీలకు ఎయిర్ పోర్ట్ కావాలని పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న తనకు ముఖ్యమంత్రులు, ఇతర నాయకులు వీటినే విశేషంగా కోరుతున్నారని తెలిపారు. బరంపురం లో ఏర్పాటుకు ఒరిస్సా నేతలు ఇప్పటికీ సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారని, పలాస ఎయిర్పోర్ట్ ను వారు అడుగుతున్నారని,తమ ఏరియాలో నిర్మించి తీరుతామని ఆయనతో స్పష్టం చేసినట్టు రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు.కాశ్మీరు నుండి అండమాన్ వరకు తిరువనంతపురం నుండి గౌహతి వరకు అనేక ఎయిర్పోర్ట్ లను కడుతూ ఉన్న తాను శ్రీకాకుళంలో కట్ట లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇది పలాస ఎయిర్పోర్ట్ కాదని ఉద్దానం ఎయిర్పోర్ట్ అని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండల్కర్,ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనింగ్ కలెక్టర్ పృథ్వీరాజ్, పలాస ఆర్డిఓ వెంకటేష్ ,తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి, కూటమి నేతలు

# ఆక్రమణలు స్వయంగా తొలగించుకోండి



**మొదటిపేజీ తరువాయి**

కొనసాగిస్తోందని ,రోడ్లు, ఫుట్‌పాత్‌ల విస్తరణతో పాటు అర్హులైన వీధి వ్యాపారులను గుర్తించి వెండింగ్ జోన్ల రూపకల్పన ద్వారా పునరావాసం కల్పించే చర్యలు చేపట్టిందన్నారు.దసరా పండుగ సందర్భంగా ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమానికి జీవీఎంసీ తాత్కాలిక విరామం ఇచ్చినప్పటికీ, చాలా మంది ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకున్నప్పటికీ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా ఆక్రమణలు కొనసాగుతున్నాయని, ఈ విషయంలో ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు, వినతులు విరివిగా అందుతున్న నేపథ్యంలో, జీవీఎంసీ వాటిని తొలగించేందుకు మరలా ఆపరేషన్ లంగ్స్ చర్యలు కొనసాగించనుందని సిసిపి తెలిపారు. అలాగే, అర్హులుగా గుర్తించిన వీధి విక్రయదారుల వ్యాపారాల వెసులుబాటుకు యు సి డి విభాగం వెండింగ్ ప్లాన్ల రూపకల్పన ,అమలు పనులను చురుకుగా నిర్వహిస్తోందని అదనపు కమిషనర్ తెలిపారు. విశాఖపట్నం అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు వేదికగా నిలుస్తోందని ,అందువల్ల నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దడం, ప్రజల సౌలభ్యం, వాహనాల నిరంతర రాకపోకలు , పరిశుభ్రమైన వాతావరణం కోసం జీవీఎంసీ రోడ్లు, ఫుట్‌పాత్‌లు, జంక్షన్లను విస్తరిస్తూ, పచ్చదనంతో సుందరీకరణ పనులను చేపడుతోందని,ఈ పనులు జీవీఎంసీ నిధులతో అమలు అవుతున్నాయని వారు తెలిపారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లు, జంక్షన్లను ఆక్రమించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న ఆక్రమణలను కొనసాగించినట్లయితే వాటిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగునని , అలాగే అర్హులుగా గుర్తించిన వీధి వ్యాపారులకు నిర్దేశిత వెండింగ్ జోన్లలో వ్యాపారం చేసుకునే అవకాశం జీవీఎంసీ కల్పించనుందని వారు తెలిపారు. ఆక్రమణలు తొలగించబడిన అనేకమంది వ్యాపారులను జీవీఎంసీ అర్హులుగా గుర్తించి, వారికి వెండింగ్ జోన్లలో వ్యాపారాలకు స్థలాలు కల్పించనుందని, ఆ దిశగా ప్రస్తుతం వెండింగ్ ప్లాన్ల రూపకల్పన తుది దశలో ఉందని అదనపు కమిషనర్, సిసిపి తెలిపారు.



# కురుపాం విద్యార్థినిలకు మెరుగైన వైద్య సేవలు



**- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**విశాఖ సిటీ అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** కురుపాం బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురైె కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థినిలకు మెరుగైన చికిత్స అందించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి కెజిహెచ్ వైద్యులను అదేశించారు. ఇప్పటికే కే జి హెచ్ లో వైద్యం పొందుతున్న విద్యార్థినులను మంత్రి ఆదివారం సాయంత్రం పరామర్శించి వారికి అందుతున్న వైద్యసేవలను గురించి సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఐసోలేషన్, రాజేంద్రప్రసాద్ వార్డు, పిల్లల వార్డులలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, వారి తల్లిదండ్రులతో మంత్రి సంధ్యారాణి మాట్లాడారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో 129 మంది విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారన్నారు. అస్వస్థతకు గురైన వారిలో 37 మంది బాలికలను మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్ లో చేర్పించామని అన్నారు. బాలికలు జాండీస్, జ్వరంతో బాధపడుతున్నారని, కె జి హెచ్ లో 37 మంది బాలికలకు మెరుగైన వైద్యం అందడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. మిగిలిన బాలికలు పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. పిల్లల్లో కొందరు హెపటైటిస్ - ఏ తో బాధపడుతున్నారని, దీనివల్ల బాలికలు కొంతమేర ఆనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం బాలికల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి అన్నారు. పాఠశాలలో మొత్తం 600 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. హాస్టల్ వద్ద మెడికల్ టీంను ఏర్పాటు చేసి పిల్లలను వైద్యపరంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు మంచినీటి కోసం ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లలందరూ కోలుకొని తిరిగి పంపేవరకు అన్ని చర్యలు చేపట్టడం మంత్రి వివరించారు. పాఠశాలలో పరిసరాలన్నీ పరిశుభ్రంగానే ఉన్నాయని, పాఠశాలలో నూతనంగా 40 టాయిలెట్స్ నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు. గిరిజన ప్రాంతాలలో అన్ని పాఠశాలల్లో ఏ ఎం ఎమ్ లు ఉన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గిరిజన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాలలో వాతావరణం మారడం వలన ఎక్కువగా జ్వరాల బారిన పడుతున్నారని, పిల్లలు పండగలకు వెళ్లివచ్చిన తరువాత కొంత మేర అస్వస్థతకు గురవుతుంటారని, ఈ సారి విద్యార్థులు ఎక్కువగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. బాలికలు అస్వస్థతకు గురికావడం పై విచారణ చేస్తున్నామని, ఎవరి తప్పిదమైనా ఉంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

# ఎస్ఈసి సభ్యులుగా పోతిన హనుమంతరావు

**-భీమిలి నియోజకవర్గం వైసీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు**

**కలిసి ధన్యవాదాలు తెలియజేసిన పోతిన హనుమంత రావు**

**మధురవాడ, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ సీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శీను ) ఆశీస్సులతో మధురవాడ 5వ వార్డు మాజీ కార్పొరేటర్, వార్డు వైసీపీ అధ్యక్షులు పోతిన హనుమంతరావు ఆపార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసి) మెంబెర్ గా నియమించిన సందర్భంగా విజయనగరం చిన్న శీను నివాసంలో 5వ వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కలిసి ధన్యవాదములు తెలిపారు. అనంతరం పోతిన హనుమంతరావు మాట్లాడుతూ పార్టీ నా పట్ల ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞుతుడై ఉంటానని, నా బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారిని అధిష్టానం గుర్తిస్తుందని నన్ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ (%ూజుజ%) గా నియామకమే ఉదాహరణ అని తెలిపారు. పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేసే వారికీ భవిష్యత్తులో పార్టీ పెద్ద పీట వేస్తుందని, మరల మనందరం వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా, చిన్న శీను ని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెపలిపించుకోవడానికి



అలుపెరగని పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అక్కడికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 7,8వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన శ్రీనివాస రావు, గుడ్ల పోలిరెడ్డి, సీనియర్ నాయకులు జె ఎస్ రెడ్డి, బోర శ్రీను, పోతిన సురేష్ కుమార్, పోతిన మూర్తిబాబు, పోతిన శేషుబాబు ముచ్చి రామారావు, రిషికేష్, బాబ్జి, అప్పలరెడ్డి, కామేష్, కొండమ్మ, రెడ్డి, రామకృష్ణ, భాస్కర్, రావణ, శ్రీను, పరదేశీ, శ్యామలరావు, మూర్తి, సింహాచలం, జోజిబాబు, శ్రీనివాస, చిరంజీవి రెడ్డి, నాగోతి చిన్నబ్బాయి తదితర నాయకులు, యువనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ లో

# లేని హామీలను కూడా నెరవేర్చాం



**పద్మనాభం,అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాలలో సూపర్ సిక్స్ లో ఇచ్చినటువంటి హామీలను కాకుండా, సూపర్ సిక్స్ లో ఇవ్వనటువంటి హామీలను కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నెరవేరుస్తున్నట్లు ఏఎంసీ డైరెక్టర్ ఓళ్ల నందిని తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో అనే కార్యక్రమం ద్వారా పద్మనాభం మండలంలో అధికారులు 664 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఈ విధంగా గుర్తించిన ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో 15 వేల రూపాయలను శనివారం ప్రభుత్వం జమ చేసినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని ఆనందపురంలో ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి తునివలస నుండి ఏఎంసీ డైరెక్టర్ ఓళ్ల నందిని ఆధ్వర్యంలో డ్రైవర్లు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఓళ్ల నందిని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా చేస్తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్క డ్రైవర్ కు లబ్ధి పొందేలా చేసామని తెలిపారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ఇచ్చినటువంటి హామీను నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**

**విశాఖ సిటీ, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** నేడు విశాఖపట్నం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు .అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. పిర్యాదుదారులకు ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

**కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**

అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం. ఎపి. జీవోవి.ఇన్ వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




## జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా చెక్కులు పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకుల కు కష్ట కాలంలో ఆదుకునేందుకు ప్రవేశ పెట్టిన ఇన్సూరెన్స్ పథకం ఎంతో ఉపయోగపడుతుంది అని అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రాంకీ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయం లో జరిగిన ఒక కార్యక్రమంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలతో ఆదివారం అనకాపల్లి నియోజకవర్గం, కసింకోట మండలం, తాళ్లపాలెం గ్రామం ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తలు తూరం కొండలరావుమరియు మట్ట శ్రీనివాసరావు కుటుంబాలకు జనసేన పార్టీ ప్రమాద బీమా 5,00,000 రూపాయల చొప్పున ఇరు కుటుంబాలకు చెక్కులను అందజేసారు.

ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన మొదటి రోజు నుంచి కష్టకాలంలో కార్యకర్తకు అండగా నిలబడాలని ఉద్దేశంతో పార్టీ ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- పి.జి.ఆర్.ఎస్ కు రాలేని వారు తమ అర్జీలను ఆన్ లైన్ ద్వారా మీ కోసం వెబ్ సైట్ లొ నమోదు చేసుకోవాలిల**

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 05, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్ఎస్) ను నేడు అక్టోబర్ 6 సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లా లో అన్ని మండల, మునిసిపల్, డివిజనల్ కార్యాలయాల్లోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరైనా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్ ) కు అనివార్య కారణాలు వలన హాజరు కాలేనివారు తమ అర్జీలను ఆన్ లైన్ ద్వారా meekosam.ap.gov.in అనే వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ లొ ఇచ్చిన అర్జీల సమాచారం కోసం అర్జీ దారుల 1100 ( ఒకటి ఒకటి సున్నా సున్నా ) కు కాల్ చేసి సమాచారం తెలుసుకోవాలన్నారు. కావున అర్జీదారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## మూలకు చేరిన 108 వాహనం

**రావికమతం, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి కేటాయించిన 108 వాహనం మూలకు చేరింది. ఆదివారం నుంచి కదలలేని స్థితికి చేరుకుందని మరమ్మతుకు సైతం కుదరదని సిబ్బంది తెలిపారు. ఈ కారణంగా తమ విధులను ఇతర వా హ నా ల లో కి సర్దుబాటు చేశారని చెప్పారు. 2020లో




కసింకోట మండలంలో సేవలందిస్తున్న 108 వాహనాన్ని మండలానికి కేటాయించారు. కొంతకాలగా ఈ వాహనం తరచూ మరమ్మతుకు గురై ప్రమాద స్థలానికి సకాలంలో చేరుకోలేక పోతుంది.ముక్కుతు మూలుగు తు చేరుకున్న రోగి, గర్భిణి, గాయాలకు గురైన వారిని సకాలంలోవారిని సకాలంలో ఆసుపత్రికి తరలించేందుకు సిబ్బంది నాన్న అగచాట్లకు గురవుతున్నారు. ఈ సందర్భంలో రోగి బంధువుల నుంచి సిబ్బంది దూషణలకు గురవుతున్నారు. ప్రస్తుతం ఈ వాహనం కదలలేని స్థితికి చేరుకోవడంతో మండల పరిధిలో గర్భిణీలు, అత్యవసర వైద్య సహాయం అందాల్సిన రోగులు, ప్రమాదానికి గురైన బాధితులు కు 108 సేవలు ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.

## మంత్రి రవీంద్ర ని కలిసిన విజయ్



**మునగపాక, అక్టోబర్ 5, మేజర్ న్యూస్:** జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, కొల్లు రవీంద్ర ను మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆదివారం మర్యాదకపూర్వకంగా కలిశారు, మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోనికి తీసుకువెళ్లి , ప్రజలను చైతన్యపరిచి మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వచ్చేలాగా, స్థానిక సంస్థల్లో కూడా కూటమి అభ్యర్థులు గెలుపే ధ్యేయం గా టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసేలా సిద్ధంగా ఉన్నామని మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో తోటాడ గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు దాడి గంగాజీ పాల్గొన్నారు.

## మద్యంపై దశల వారీగా ఉద్యమం చేపడతాం

**- సిపిఎం విస్తృత స్థాయి సమావేశంలో నిర్ణయం**




**దేవరాపల్లి, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** మద్యం బెల్టుషాపులపై దశలవారీగా ఉద్యమం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి బి.టి దోర పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశం ఎం.ఎర్రి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న, దొర మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారులు బరి తెగింపుకు పును కుంటున్నారని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామాలోను విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహణ చేస్తు పేదలు కష్టాన్ని దోసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కేటాయించిన లైసెన్స్ షాపులకు, అనుబంధంగా గ్రామాల్లో మద్యం దుకాల యజమానులు చిన్న చిన్న గ్రామాల్లోను కిల్లి కోట్టులోను, పాన్ షాపులు, దాబాల్లోను, టి కోట్టుల్లో సైతం విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు. చిన్న పిల్లలు, మహిళలు నిత్యం తిరుతున్న రోడ్లు పక్కన బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టాన్ని విస్మరించడమేనని తెలిపారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల ప్రభుత్వం కేటాయించిన ఎం ఆర్ పి ధరల కంటే బెల్ట్ షాపులో ఒక బాటిల్ దగ్గర అదనంగా 50 నుంచి 100 రూపాయలు అదనంగా వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో మద్యం విక్రయించ డానికి అనధికారిక వేలం పాటలు లక్షల్లో నిర్వహించి బెల్టు షాపులు యజమానులు సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. అక్రమ అమ్మకాలు జరగడంతో సామాన్యులు నిరుపేదలు, కూలీలు జేబులు ఖాళీ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో దర్జాగా మద్యం విక్రయాలు నిర్వహించడం వల్ల మద్యం పట్ల ఎక్కువ శాతం యువత మద్యానికి బానిసలు అవుతున్నారని తెలిపారు.

## రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- వ్యర్థ రసాయనిక జలాలను తోడించాలి
- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్



**పరవాడ, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** పరవాడ భర్ణికం గ్రామాల మధ్య మొల్లోడు గెడ్డ లో అక్రమంగా బరితెగించిన రాంకీ యాజమాన్యం వ్యర్థ రసాయనిక జలాలను విడుదల చేయడం వలన భూగర్భ జలాలు నాశనం అవుతున్నాయని వ్యవసాయం పడడం లేదని వెంటనే రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి. సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మొల్లోడు గెడ్డ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులు సైతం ముక్కు మూసుకొని ప్రయాణించవలసిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఫిర్యాదు చేసినప్పుడు పిసిబి అధికారులు తూతు మంత్రంగా రాంకీ యాజమాన్యానికి నోటీస్ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య ఈ ప్రాంతాన్ని పరిశీలించారని తీసుకున్న చర్యలు ఏమిటో అర్థం కాలేదని అన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు రాంకీ యాజమాన్యానికి అడుగులకు మడుగులు ఉన్నారని ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే కూటమి నేతలు రాంకీ యాజమాన్యానికి అండగా నిలవడం వల్లనే ఈ రకంగా వాయు, జల కాలుష్యానికి రాంకీ యాజమాన్యం కారణమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాడుతామని గని శెట్టి హెచ్చరించారు.




## రక్షిత మంచినీటి పథకంలో క్లోరినేషన్‌కు చర్యలు



**గరుగుబిల్లి, అక్టోబర్ 5,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని రక్షిత మంచినీటి పథకంలో క్లోరినేషన్ చేయించేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పా రావు తగు చర్యలు చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం రక్షిత మంచినీటి పథకంలో క్లోరినేషన్ చేయించడం జరిగిందని తెలిపారు. ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలుకు రక్షిత మంచినీటి పథకం లో క్లోరినేషన్ చేయించడం జరిగిం దన్నారు.అదే విధంగా రక్షిత మంచి నీటి పథకం పరిసరాల్లో పరిసరాలు పరిశుభ్రం చేయించడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు తెలిపారు.

## ఎవరూ ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదు

**– శివన్నపేట పాఠశాలకు వారం రోజులు సెలవు**

**– జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి**



**పార్వతీపురం, కురుపాం అక్టోబర్ 05, మేజర్ న్యూస్ :** కురుపాం మండలంలో శివన్నపేటలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలకు రేపటి నుంచి (అక్టోబర్ 06) వారం రోజులు పాటు సెలవులను ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. సీరం బైలి రుబిన్ 5 పాయింట్లకు మించి ఉంటే ముందస్తు జాగ్రత్తలు మరియు మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కెజిహెచ్ కి తరలించడం జరుగుతుందన్నారు. అలాగే శివన్నపేటలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో అందరి దగ్గర రక్త నమూనాలు తీసుకోవడం జరిగిందని, వాటి రిపోర్టులు ఇంకా రాలేదని అన్నారు. త్వరలోనే నివేదికలు రానున్నాయని, నివేదిక వచ్చిన పిదప తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. అంతవరకు ప్రతి విద్యార్థిని క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎటువంటి సంఘటనలు జరుగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా అక్టోబర్ 06 సోమవారం నుంచి వారం రోజులు పాటు ప్రత్యేక సెలవులను ఇవ్వడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## నేటి నుండి గౌరీపౌర్ణమి ఉత్సవాలు

**ఉత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు**

**విగ్రహాలు తయారు చేస్తున్న తిరుపతి, మహేష్ ,రమణ, తదితరులు**




**గరుగుబిల్లి, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమ వారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహిం చనున్న గౌరీ పౌర్ణ మి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల పరిధిలోని రావి వలస, కారివలస, ఉల్లిభద్ర, పెద్దూరు,రావుపల్లి, శివ్వాం, కొత్తూరు తదితర గ్రామా ల్లో గౌరీపౌర్ణమి ఉత్సవాలను నిర్వహిం చనున్నారు.

మండల కేంద్రంలో నిర్వ హించనున్న గౌరీపౌర్ణమి ఉత్సవాలలో భాగంగా కిరణంపల్లి తిరుపతి రావు, బుక్కూరు వెంకటరమణ, బుక్కూరు వీరాచారి,ముగడ మహే శ్వరరావు, కిరణంపల్లి గణేష్ తది తరులు నంది వాహనంపై ఈశ్వరు డు,పార్వతి, గంగ ప్రతిమలను తయారు చేస్తున్నారు.ఈమేరకు సోమవారం రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ప్రతిష్ట కార్యక్రమం చేపట్టనున్నారు.అనంతరం భక్తులు దర్శించుకోవడం జరుగుతుందని పూజారి కిరణంపల్లి తిరుపతిరావు తెలిపారు.

## స్థానిక ఎన్నికలుపై అడుగులు ఆగేన..? సాగేన..?

- స్థానికి ఎన్నికల నిర్వహణపై సర్కారు మీమాంస..
- బీసీ రిజర్వేషన్లపై గతంలో చంద్రబాబు హామీ..
- ఎన్నికల షెడ్యూలు అకస్మాత్తుగా జారితో తర్జనభజన..
- మూడు నుండి 6 నెలల పాటు వాయిదా పడే అవకాశం..
- ప్రత్యేక అధికారుల పాలనపై ఆలోచనలో ప్రభుత్వం..?



**(సీతానగరం అక్టోబర్ 5 మేజర్ న్యూస్) :** రాష్ట్ర ఎన్నికల అధికారి నీలం సాహ్ని రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నగర మూవీంచడంతో అధికార కోటను విపరీతంగా వైసిపి అప్రమత్తం అయినప్పటికీ ఎంత లోనే ఈ ఎన్నికల నిర్వహణపై తలెత్తున అనుమానాలు వారిని అయోమయంలోకి నెడుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల అధికారి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది జనవరిలో ఎన్నికలు క్రతువు ముగించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15లోగా వార్డు పునర్వ్యభజన. రిజర్వేషన్. నవంబర్ 15లోగా ఓటర్ జాబితా సిద్ధం 30ల్లో గా పోలింగ్ కేంద్రాల ఖరారు ఈవీఎంలు సిద్ధం డిసెంబర్ 15 లోక రిజర్వేషన్ ఖరారు చేయవలసి ఉంటుందనేది ఆ షెడ్యూల్ సారాంశం జనవరిలో పోలింగ్ అదేరోజు లెక్కింపు ఫలితాలు వెళ్ళండి జరగాలని ఆమె స్పష్టం చేశారు.



గత స్థానిక ఎన్నికల 2019 చివర్లో పంచాయతీలు.ఎంపీటీసీలు జడ్పిటిసిలు వేర్వేరు దశలో జరిగాయి. వాటి పదవి కాలం వచ్చే ఏడాది ప్రారంభంలో ముగుస్తుంది పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి కొత్త పాలకవర్గాలు అప్పటికే ఏర్పడి. పాత వాటికి గడువు ముగుస్తున్న వెంటనే కొత్త పాలకవర్గలు కొలువుదీరాల్సి ఉంటుంది . ఈ నైపద్యంలోనే ఎన్నికల అధికారి నీలం సాహ్ని తాజా షెడ్యూల్ జారీ చేశారు. వాస్తవానికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు సకాలంలో జరిగిన దాఖలాలు తక్కువగా ఉన్నందున ఈసారి కూడా గడువులోగా జరిగే అవకాశం ఉండదని కనిష్టంగా రెండు నెలల నుండి ఆరు నెలలు ఆలస్యం కావచ్చని విపక్ష వైసిపి తో పాటు అధికార కూటమి కూడా భావించి ఏమరపాటుగా ఉన్నాయి. ఇటువంటి సమయంలో ఎన్నికల షెడ్యూలు విడుదలవడం వారిని అవ్వకయ్యలా చేసింది.

షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమే అయినప్పటికీ బీసీ రిజర్వేషన్లు అడ్డంగా మారింది. వచ్చే స్థానిక ఎన్నికల సమయం నాటికి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కనిపిస్తామని చంద్రబాబు నాయుడు గత ఏది అదే సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో హామీ ఇచ్చారు ఆ హామీ నెరవేరకే ఎన్నికలకు వెళ్ళవలసి ఉంటుంది లేకుంటే చేదు పలితాలు తప్పవు అధికారంలో ఉండి అటువంటి పరిస్థితి తన్నితే రాజకీయంగా నష్టం జరుగుతుంది అనగానే ఇప్పటికీప్పుడు బీసీ రిజర్వేషన్లు ప్రారంభించినా కూడా కులగణన. బీసీలలో ఉప కులాల గుర్తింపు వాటి వారిగా రిజర్వేషన్లు ఇవన్నీ జరగాలంటే ముందుగా ఇంటింటి సర్వే అవసరం అవుతుంది. ఒకవేళ ఎన్నికల నిర్వహణకు సర్కార్ సై అంటే ఎన్నికల అధికారి షెడ్యూల్లో ఫాలో అవ్వాల్సి ఉంటుంది. క్షేత్రస్థాయి సిబ్బంది. అధికారులు ఆ పనుల్లో నిమగ్నంకావాల్సి ఉంటుంది. అటు ఆ పనితో పాటు ఇటు బి సి కులకర్ణ ఏకకాలంలో నిర్వహించిన అసాధ్యం. సంబంధించిన ప్రక్రియ. కులగణన సర్వే ఒకేసారి జరుపవలసి రావడం జరిగే పని కాదు .ఇటువంటి పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలు నిర్వహణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం కూడా ఈ విషయమే తజ్జనభజనలు చెందుతున్నట్లు అధికారవర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వనీకున్న ప్రత్యేక అధికారులు వినియోగించి ఎన్నికల తాత్కాలిక వాయిదాకు ఎన్నికల అధికారీని కోరే వెసులుబాటు ఉందన్న ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించే వీలుంటుందని ఆ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి . సంక్రాంతి సీజన్ డిసెంబరు మూడో వారం నుంచే ప్రారంభమైపోతుంది . ఆ సమయంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలంటే సిబ్బందికి అధికారులకు కూడా ఇబ్బందే పైగా జనవరిలోనే ఎన్నికలు చేయాలంటే సంక్రాంతి సందడికి దూరం కావలసి ఉంటుంది ఈ పరిస్థితిలో ఎవరికి ఆమోదయోగ్యాం అనిపించుకోదు. అంతేకాకుండా పోలింగ్ సరేలే పైన దీని ప్రభావం చూపుతుంది .అందువల్ల ఎన్నికల వాయిదా కోరే అవకాశం ఉన్నాయని ఉద్యోగవర్గాలు అంచనా వేస్తున్నాయి. రాజకీయ పార్టీలూ ఇలాగే ఆలోచిస్తున్నాయి. పండగ తర్వాత జరిగితే బాగుండు అనీ కోరుకుంటున్నాను ఈ లోగా అన్ని సమకూర్చుకునే దానికి వీలవుతుందని వారి అభిప్రాయం అలాగే ప్రత్యేక అధికారుల పాలన మీద కూడా అధికార పార్టీ ఆలోచన ధోరణి కనబడుతున్నట్లు తెలుస్తుంది. గతంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో సుమారు రెండు సంవత్సరాలు ప్రత్యేక అధికారుల పంచాయతీ పాలన నిర్వహించిన సంఘటన గ్రామాల్లో గుర్తుచేసుకుంటున్నారు ఇప్పుడు అదే తీరు ప్రభుత్వ అనుసరిస్తుందని అనుమానాలను కూడా రాజకీయ నాయకుల్లో వ్యక్తం అవుతుంది.

## కుశ గిరిజన గ్రామంలో స్వయంభు శివలింగం ప్రత్యక్షం

**– పూజలు చేస్తున్న గిరిజన ప్రజలు**



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 5 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, పనకాబడి పంచాయతీ, కుశ గిరిజన గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో స్వయంభు శివలింగం ప్రత్యక్షమైంది. దీనిని చూసిన గ్రామస్తులు ఈ శివలింగానికి పెద్ద ఎత్తున పూజలు చేయడం, పరిసరాలను శుభ్రపరచడం చేశారు. మండల తాసిల్దార్ ఎన్.శేఖరం, గిరిజన నాయకులు ఎన్.సింహాచలం, గిరిజన సాంస్కృతిక ప్రచారకర్త, ఉపాధ్యాయులు నాగభూషణం మాస్టారు తదితర గిరిజనులు ఈ శివలింగాన్ని పూజలు చేశారు.

బాడంగి మండల ప్రజల ముఖ్యమైన సమస్యలపై

## ఎమ్మెల్యే బేబీ నాయన అసెంబ్లీలో గళం



**బాడంగి, అక్టోబర్ 5 (మేజర్ న్యూస్) :** మండలంలోని ప్రజల సమస్యలను గుండెకాయలుగా భావించి ముఖ్యమైన సమస్యలపైపరిష్కారం దిశగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే బేబీ నాయన, అసెంబ్లీలో బాడంగి మండలంలోని పలు ప్రధాన సమస్యలను ఉద్దేశించి ప్రభుత్వదృష్టికితీసుకువచ్చారు. రాజాం–బాడంగి–రామభద్రపురం మార్గంలో ఉన్న ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిన్నదని, ముఖ్యంగా బాడంగి మెయిన్ రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రాణభయంతో ప్రయాణించాల్సి వస్తోందని ఎమ్మెల్యే అసెంబ్లీలో పేర్కొన్నారు. ఈ రహదారిని తక్షణం ఫోర్‌లైన్ రహదారిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే బాడంగి మండలమంతటికీ సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని, రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కూడా ఎమ్మెల్యే బేబీనాయన స్పష్టంగా తెలిపారు. ఇంకా, మొక్కజొన్నకు మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, ధాన్యం కొనుగోలు విధానం తరహాలో ప్రభుత్వమే మొక్కజొన్నను కూడా నేరుగా కొనుగోలు చేయాలని ఆయన అసెంబ్లీలో డిమాండ్ చేశారు. ప్రజల తరఫున తమ సమస్యలను గళం విప్పి ప్రస్తావించిన ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే బేబీ నాయన పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన ప్రస్తావించిన తదితర పలు అంశాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా గౌరీ ఉత్సవాలు ప్రారంభం

### చిన గౌరమ్మ ప్రతిష్ఠాపన



**తెర్లాం, అక్టోబరు 4 మేజర్ న్యూస్ :** మండలంలో పలు గ్రామాలలో గౌరీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకలలో భాగంగా శనివారం రాత్రి పాముల వలస గ్రామంలో చిన గౌరమ్మ ప్రతిష్ఠాపన అంగ రంగ వైభవంగా నిర్వహించారు. బాలపేరంటాలు నగిరెడ్డి జాన్ గౌరమ్మ ను తలపై పెట్టుకొని నందీశ్వర విగ్రహాలు ఏర్పాటుకు ముందు ఆ తల్లినీ మత్తయిదువులు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని వేడుకున్నారు. ఆనవాయితీ ప్రకారం గ్రామానికి చెందిన వరి పొలంలోకి వెళ్లి వరి దుబ్బును పీటపైన బాల పేరంటాల తలపై పెట్టుకొని వచ్చి నందెన్న ఏర్పాటు చేసే స్థలంలో ప్రతిష్టించారు. గ్రామ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసే ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా దవళ



**నెల్లిమర్ల, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామానికి చెందిన దవళ లక్ష్మణరావును వైఎస్సార్సీపీ కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆదివారం ఉత్తర్వులు జారీచేసింది. పార్టీ ఆవిర్భావం నుంచి లక్ష్మణరావు సేవలందిస్తున్నారు.

దివంగత నేత పెనుమత్స సాంబశివరాజు అనుచరుడిగా ఉండేవారు. ప్రస్తుతం సాంబ శివరాజు తనయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు అనుచరుడిగా ఉన్నారు. గతంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా కొంతకాలం సేవలందించారు. గత 20 ఏళ్లుగా కార్మిక నాయకుడిగా సేవలందించిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ సురేష్ బాబు ఆశీస్సులతో జిల్లాలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. తనకు అవకాశం ఇచ్చిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ రెడ్డికి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుకు, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, జడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. లక్ష్మణ రావుకి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## విఫణికల్ప కాంప్లెక్స్‌లో ప్రముఖుల ఫోటో ఎగ్జిబిషన్



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 5 మేజర్ న్యూస్ :** విజయనగర ఉత్సవాలు, పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మూడులాంతర్ల సమీపంలో ఉన్న విపణికల్ప కాంప్లెక్స్ వద్ద వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖుల ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ మేరకు అవసరమైన ప్రముఖుల చిత్రపటాలను సేకరించి వారి యొక్క వివరాలు క్రోడీకరించి ప్రదర్శనలో పొందుపరిచారు. పండగకు విచ్చేసిన భక్తులు ఈ ఎగ్జిబిషన్ ను తిలకించవచ్చునని చెప్పారు. ఇందుకోసం ప్రవేశద్వారం గుండా వెళ్లి ప్రముఖుల ఫోటోలన్నీ తిలకించిన అనంతరం బయటకు వచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖుల చిత్రాలు, వారి యొక్క విశేషాలను ప్రజలకు తెలిసే విధంగా ఫోటో ప్రదర్శనశాలను ఏర్పాటు చేశామన్నారు. అయితే సమయాభావం వల్ల మరి కొంతమంది చిత్రాలను ఏర్పాటు చేయలేకపోయామన్నారు. అందుబాటులో ఉన్న ప్రముఖుల చిత్రాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశామని చెప్పారు. మరికొంత మంది ప్రముఖుల చిత్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఏర్పాటు చేయలేకపోయామన్నారు. వారి కుటుంబ సభ్యులు, హితులు అన్యధా భావించవద్దని నల్లనయ్య కోరారు.

## సామాజిక అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలి




**బొబ్బిలి, అక్టోబర్ 05: మేజర్ న్యూస్ :** సామాజిక అభివృద్ధిలో, సమాజ సేవలో ఉపాధ్యాయుని భాగస్వామ్యం కీలకం అని రోటరీ క్లబ్ ఫౌండేషన్ చైర్ డాక్టర్ సజ్జ అప్పల రాజు అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ నేపథ్యంలో క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి, కార్యదర్శి శివ కాంత్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని రోటరీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయునిగా విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ సమాజ సేవకునిగా సమాజానికి ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్న జెసి రాజుకు రోటరీ, కారుణ్య సంస్థలు రోటరీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా రోటరీ కమ్యూనిటీ సర్వీస్ చైర్మన్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా కారుణ్య, రోటరీ సంస్థల ద్వారా సమాజంలో ఉన్న బీదలకు, పేదలకు, అనారోగ్య పీడితులకు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి, కుటుంబాలను పోషించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నవారికి, దీర్ఘ కాలిక రోగులకు ,దివ్యంగులకు, ఎయిడ్స్ బాధితులకు వృద్ధులకు, నిస్సహాయులైన మహిళలకు చేయూత నివ్వటం,పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందివ్వటం లాంటి సేవాకార్యక్రమాలు జె సి రాజు మాస్టారు నిర్వహిస్తున్నారన్నారు. ఒక ఉపాధ్యాయుడు ఇంత సుదీర్ఘకాలంగా సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించటం గొప్పవిషయమని, ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో ఇలాటి సేవా తత్పరులను సత్కరించుకోవటం సామాజిక బాధ్యతని అన్నారు. జె సి రాజు మాస్టారు చేసిన సేవలు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపును పొందారన్నారు. మరిన్ని సేవలు సమాజానికి అందించాలని అభిలాషించారు. సమావేశంలో రోటరీ, కారుణ్య సంస్థల సభ్యులు సింద్రీ శ్రీని వాసరావు, ప్రవీణ్, రామ కృష్ణ,శ్రీ దేవి శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికా మేమున్నాం నీకిక

### ఆర్థిక భరోసాకు రూ. 50వేల ఆర్థిక సాయం



**భోగాపురం, అక్టోబర్ 5: మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో అనారోగ్యంతో తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన జనసైనికుడైన ఇప్పిలి రాంబాబుకు మేమున్నామంటూ ఆర్థిక భరోసా కల్పించే దిశగా ముందడుగు వేయడం అభినందనీయం. భోగాపురం మండలం రామచంద్రపేట గ్రామానికి చెందిన రాంబాబు తల్లిదండ్రులు ఇటీవలలో మృతి చెందారు. ఒంటరిగా మానసికంగా, ఆర్థికంగా బాధపడుతున్న రాంబాబును పరామర్శించి ఎమ్మెల్యే నాగ మాధవి ఆదేశాల మేరకు రూ. 50 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కోలా గోవింద, కోన వీరబాబు, నోడగల రాహుల్, బోర సూరి మరియు ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని...

## ప్రత్యక్షంగా తిలకించేందుకు స్క్రీన్ ఏర్పాటు



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 5 మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర ఇలవేల్పు పైడితల్లమ్మ జాతర మహోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు అవసరమైన పెద్ద స్క్రీన్ లను విజయనగరం నగరపాలక సంస్థ ఏర్పాటు చేసింది. మయూరి జంక్షన్, అంబేద్కర్ జంక్షన్ ప్రాంతాలలో ఈ తరహా స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం నుండి డిఈ శ్రీనివాసరావు, ఏఈ స్రవంతి ఇతర సిబ్బంది స్క్రీన్ల ఏర్పాటులో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ అశేష భక్త జనావళి పైడితల్లి అమ్మవారిని దర్శించుకునేందుకు నగరానికి తరలి వస్తున్నారని ,అయితే సిరిమాను జాతర అందరికీ చూడాలని ఉంటుందని కొంతమంది సుదూర ప్రాంతాలలో ఉన్న వారికి కూడా ప్రధాన జంక్షన్లలో స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు రెండు చోట్ల బిగ్ స్క్రీన్ లను ఏర్పాటు చేశామన్నారు. ఈ సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆకట్టుకున్న పుష్ప ప్రదర్శన







**విజయనగరం, జిల్లా అక్టోబర్ 05 :** విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక మానాన్స్ గ్రౌండ్లో ఆదివారం నుంచి ఏర్పాటు చేసిన ఫల పుష్ప ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఈ ప్రదర్శన ప్రారంభించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పుష్పాలను ఆసక్తిగా తిలకించారు. కూరగాయలతో ఏర్పాటు చేసిన వినాయకుని ఆకృతి వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది తిలకించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్, ఉద్యానశాఖ ఉప సంచాలకులు కె.చిట్టిబాబు, డీఆర్డీఏ పిడి శ్రీనివాసరావు, ఏపిడి సావిత్రి, ఉద్యానశాఖ అధికారులు, వేదిక ఇంచార్జిలు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 5: మేజర్ న్యూస్ :** విజయనగరం ఉత్సవాల్లో భాగంగా నగరంలో ప్రత్యేక గాంచిన శిల్పారామం నృత్య కళా వేదికలో చిన్నారుల నృత్య ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన ఆద్యంతం వినోదాత్మకంగా జరిగింది. చిన్నారుల చేసిన ఈ నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. రిటైర్డ్ ఎల్ డిఎం శ్రీనివాసరావు, శిల్పారామం మేనేజర్ రమణ, కెనరాబ్యాంక్ విశ్రాంతి మేనేజర్ పి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని రేషన్ డీలర్లు



**రామభద్రపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో డీలర్లు సమయపాలన పాటించక పోవడంతో రేషన్ కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపిటీసీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు భవిరెడ్డి శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 10 గంటలైనా షాపులు తీయకపోవడంతో ప్రజలు ఇబ్బం దులు పడుత న్నారని, ఇక్కడ ఉన్న 2 డిపోల్లో ఒక డిపో బినామీ వ్యక్తితో నిర్వహిస్తున్నారని, అలాగే బియ్యం కొలతల్లో కూడా చాలా తేడాలు చేస్తున్నారని తెలిపారు. రాజాన గణపతికి 20 కిలోలు కార్డులో ఉంటే 15 కిలోలే ఇచ్చారని, ఈ రెండు డిపోలపై పౌర సరఫరాల శాఖాధికారులు, రెవెన్యూ అధికారులు సమగ్రమైన విచారణ చేపట్టి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై తహసీల్దార్ అజరఫీజాన్ను వివరణ కోరగా దీనిపై విచారణ జరిపిస్తామని తెలిపారు. 2 డిపోలపై దర్యాప్తు జరుపుతామని తెలిపారు.


## మాజీ జెడ్పీటీసీ ప్రతినిధిని పరామర్శించిన బేబీ నాయన తెంటు



**తెర్లాం, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** నెమలాం గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ప్రతినిధి బోను అప్పల నాయుడు నీ బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కే.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మునాయుడులు ఆదివారం అతనిని పరామర్శించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అతనిని వారి స్వగృహానికి వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న అతనిని ఓదార్చి ధైర్యం నింపారు. మరల పూర్వం వలె సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇస్తారని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారి వెంట టి.డి.పి ఆ గ్రామ నాయకులు గేదెల సత్యం కుమారుడు ఉమామహేశ్వర రావు బొంగు శ్రీనివాస రావు, పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# పి-4 అమల్లో అధికారుల నిర్లక్ష్యం.!

### – మాటలు తప్ప చేతల్లో శూన్యం.! – పీ 4 అమలు పై అధికారులు దృష్టి సారించాలని డిమాండు




**మెరకముడిదాం అక్టోబరు 5 మేజర్ న్యూస్ :** పేదలు ధనికుల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ 4 సర్వేలో ఎంపిక కాబడిన పేదలు ను బంగార కుటుంబాలుగా తయారు చేయుటకు అధికారులు చేయ వలసిన రెండో దశ కార్యక్రమం అనగా పేదవారిని , ధనికులకు అప్పగింత కార్యక్రమం మండలంలో నత్తనడకన సాగుతోంది. దాదాపు ఈ కార్య క్రమాలు ను మరచిపోయాననే విమర్శలు గుప్పుమంటున్నాయి.

ఉగాది పర్వదినాన ప్రారంభమైన పబ్లిక్ ప్రైవేటు పీపుల్స్ పార్ట్నర్షిప్ అనే ఈ నాలుగు వర్గాల కార్యక్రమంనకు అధికారుల అలసత్వం కారణంగా ఆదరణ కరువైందని ఆరోపణలు వస్తున్నాయి.ఈ పీ 4 విధానంలో సర్కారు నేరుగా ఆర్థికపరమైన అంశాలను నిర్వహించదు. అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను 10 శాతం ధనికులు దత్తత తీసుకుని పైకి తీసుకు రావడం తో పాటు సంపద అధికముగా ఉన్న ఫ్యామిలీలు అట్టడుగున ఉన్న ఫ్యామిలీలకు ఆర్థికంగా తోడ్పాటును అందించడమే ఈ పీ 4 ముఖ్య ఉద్దేశం. మంచి సదుద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కార్యక్రమం అమలు జాడ మండలం లో ఎక్కడా కనిపించకుండా పోయింది. మండలం లోగల 29 పంచాయతీ లు,18 సచివాలయాల్లో పీ 4 సర్వే అయితే మాత్రం ఆదరా, ,బాదరా గా చేసేసారు. ఇందులో ధనికులును కూడా కొన్ని పంచాయతీలలో పెదవారిగా గుర్తించిన సంఘటనలు చోటుచేసుకున్నాయి.ఇది అధికారులు ఉదాసీనత కు అద్దం పడుతుందని విమర్శలు ఉన్నాయి. దీనిని పర్యవేక్షించిన మండల అధికారులు స్పందన కూడా అంతంత మాత్రంగానే ఉందని ప్రస్తుతం ఈ పథకం అమలు తీరును బట్టి చెప్పాల్సి వస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. అదేమిటని అడిగిన వారికి అధికారులు నుంచి చిత్ర,, విచిత్ర మైన సమాధానాలు ఎదురైనాయి. లక్షాది అయినా, వారి పేరున ఏమీ లేకపోతే వారు పేదవారుగానే సర్వేలో వచ్చేస్తారని సెల విస్తున్నారు. అలా ధనికులు పేద వారిగా వచ్చేసిన సంఘటనలు మండల మొత్తం మీద ఎక్కువ శాతమే ఉంది. ఈ తప్పులు వల్ల, నిజమైన పేదలు ఎంపికలో అన్యాయం జరిగే అవకాశం ఉంది. సర్వే తద నంతరం అలాంటి పొర పాట్లను గ్రామ సభలు నిర్వ హించి సరిచేయాలని ఆదేశాలున్నా, అవి తూతూ మంత్రంగా నే జరిగినట్లు విమర్శలు వస్తున్నాయి. మండల అధికారులు ఈ పీ4పై దృష్టి అంతంత మాత్రంగానే పెడుతున్నారన్న విమర్శలు తో ఈ మంచి కార్యక్రమం కార్యరూపం దాల్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని , అధికారులు ఇప్పటికైనా ఈ కార్యక్రమం పై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఆరికతోట విద్యార్థుల ప్రతిభ





**రామభద్రపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని ఆరికతోట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన అడపా భువనేశ్వరి క్రీడా కోటాలో ట్రిపుల్ ఐటీ ఒంగోలులో సీటు సాధించిం దని పీడీ బొత్స రత్నకిశోర్ తెలిపారు. ఇదే పాఠశాలకు చెందిన మలిరెడ్డి జ్యోతిప్రకాష్ క్రీడల్లో మంచి ప్రావీణ్యత పొందుతూ క్రీడా కోటాలో ఏపీఆర్ జేసీ నాగార్జునసాగర్లో ఇంటర్లో సీటు సాధించాడు. వీరిని పాఠశాల హెచ్ఎం గులిపల్లి కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందించారు.

## హైస్కూల్ పిల్లలకు హిందీ స్టడీ మెటీరియల్ పంపిణీ



**బొబ్బిలి, అక్టోబర్ 05, మేజర్ న్యూస్ :** పెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థులు కు హిందీ స్టడీ మెటీరియల్ ప్రధానోపాధ్యాయుడు ఎం. వేణు గోపాల్ శనివారం అందజేశారు.ఈ మెటీరియల్ బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ మెటీరియల్ అందరికీ అర్థము అయ్యేలా సరళ భాషతో సిడి పిల్లలకు ఉపయోగపడేలా పుస్తకాన్ని తయారు చేసారు. ఎబి విద్యార్థులకు కూడా 96% మార్కులు వచ్చేలా తయారు చేయబడింది అని హిందీ ఉపాధ్యాయుడు మరడాన చిన సత్యం తెలిపారు. ఈ మెటీరియల్ చదవడం ద్వారా హిందీ లో ఈ ఇయర్ మంచి ఫలితాలు వస్తాయని అశాభావం వ్యక్త పరిచారు.

## దేశ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్‌దే కీలక పాత్ర : ఆర్ఎస్ఎస్ శాఖాధికారిణి రమణ





**బొబ్బిలి, అక్టోబర్ 05: మేజర్ న్యూస్ :** దేశ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ దే కీలక పాత్ర అని ఆ శాఖ కారయకారిని కె.వి.రమణ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ విబాగ్ కార్యకారిని శ్రీ కె.వి.రమణ మాస్టారు మాట్లాడుతూ దేశ నిర్మణంలో ఆర్ఎస్ఎస్ కీలకపాత్ర పోషించడం జరుగుతున్న ట్టు అన్నారు.

నిస్వార్థంగా సమాజంలో ఏ రకమైన విపత్తులు జరిగిన స్వయం సేవక్‌లు వెంటనే వేళ్లి తమ సేవలు అందిస్తారు.

దేశంలో హైందవ ధర్మం కోసం ఎల్లవేళలా పనీ చేసే సామాజిక సేవ సంస్థ ఒక్క ఆర్ ఎస్ ఎస్ అని అన్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో భారత మాత చిత్ర పటానికి పుష్ప మాలాలంకారణ చేసారు. 200 మంది స్వయం సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఆర్ఎస్ఎస్ ప్రార్థన గీత్‌తో ఉత్సవాలు ఘనంగా ముగించారు.

# ఓవర్ హెడ్ ట్యాంకు ఐరన్ నిచ్చెన ఏర్పాటు

### - సర్పంచ్ నారాయణమ్మ,ఉప సర్పంచ్ ఎల్లంనాయుడు - పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు వెల్లడి



గరుగుబిల్లి, అక్టోబర్ 5, మేజర్ న్యూస్:మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని రక్షిత మంచినీటి పథ కంకు సంబంధించిన ఓవర్ హెడ్ ట్యాంకుకు ఐరన్ నిచ్చెన ఏర్పాటు చేసేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడులు తగు చర్యలు చేపట్టారు. రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకుకు క్లోరినేషన్ చేసిన సమ యంలో నిచ్చెన లేని కారణంగా కొంతమేర ఇబ్బందులు ఎదురవు తుండేవి.

ఈమేరకు గ్రామ పంచా యతీ మంజూరు అయిన 15వ ఆర్థిక సంఘం నిధులతో ఓవర్ హెడ్ ట్యాంకుకు ఐరన్ నిచ్చెన ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు తెలిపారు.ప్రస్తుతం ఓవర్ హెడ్ ట్యాంకుకు ఐరన్ నిచ్చెన ఏర్పాటు చేయడంతో పాటు పెయింటింగ్స్ వేయించడం జరిగిందని గ్రామ పంచా యతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లం నాయుడు, పంచాయతీ కార్యదర్శి అప్పారావులు తెలిపారు.

## ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం.. గిరిజన విద్యార్థినులు మరణాలు

### - విద్యార్థులకు సరిపడే మరుగుదొడ్లు, వసతి గృహాలు లేకపోవడం - స్కూలు చుట్టుప్రక్కల వ్యవసాయ క్షేత్రాల్లో అధిక మోతాదులో కెమికల్ ఫర్టిలైజర్స్ వాడటం - బిజెపి జిల్లా ఎస్టి మోర్చా నిమ్మక సింహాచలం

గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 5 (మేజర్ న్యూస్) : కురుపాం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాలలో జరిగిన విద్యార్థుల మరణాలపై గల కారణాలపై బిజెపి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు నిమ్మక సింహాచలం విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శాఖాపరమైన ఉన్నతస్థాయి అధికారులు,డిడి ఏటిడబ్ల్యుఓల పర్యవేక్షణ లోపం మరియు సిబ్బంది నిర్లక్ష్యం అని అన్నారు. పాఠశాలలో సరైన వసతి గృహాలు మరుగుదొడ్లు లేకపోవడం విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో జాండీస్‌కు గురవడానికి గల కారణమన్నాడు.

కలుషితమైన నీటిని వినియోగించడం,సరైన వసతులు లేకపోవడం వల్ల సరైన నిద్ర విశ్రాంతి లేకపోవడం వంటి కారణాలవల్ల పిల్లల్లో జాండీస్ వంటి వ్యాధులు లక్షణాలు ఎక్కువగా వస్తున్నాయని సింహాచలం అనుమానం వ్యక్తం చేశారు.

అలాగే స్కూల్ పరిసర ప్రాంతాలలో విద్యార్థుల ఆట స్థలంలో గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించడానికి గ్లైసల్ వంటి హానికరమైన కెమికల్ వాడడం, స్కూలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచకపోవడం, స్కూలు చుట్టూ ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో హానికరమైన రసాయనక మందులు గ్లైసలు, మోనోక్రోట్ పాస్, ఇలా అనేక ప్రమాదకరమైన మందులను వ్యవసాయ క్షేత్రాల్లో పిచికారి చేయడం వలన వాటి ప్రభావం అంతర్గత భూగర్భ జలాలలో కలుషితం జరిగి ఉండొచ్చని ఆ దిశగా కూడా పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.

## ఘనంగా శ్రీచక్రతీర్థస్నానాలు : దేవస్థానం ఈవో వి.వి.సూర్యనారాయణ వెల్లడి





**గరుగుబిల్లి ,అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు (పవిత్రోత్సవములు) ముగింపు సందర్భంగా ఆదివారం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఉదయం సుప్రభా తసేవ, బాలబోగం, చూర్ణోత్సవం, స్నపనం, తదితర పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. అనంతరం పవిత్ర నాగావళి నదిలో శ్రీస్వామివారి శ్రీచక్రతీర్థస్నానములు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మేళతాళాలతో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పవిత్ర నాగావళి నది ఒడ్డు వరకు ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలాచార్యులు తదితరుల ఆధ్వర్యంలో తీసుకు వెళ్లారు. అనంతరం పవిత్ర నాగావళి నదిలో శ్రీచక్రతీర్థస్నానంలు కార్యక్రమంను ఆలయ ప్రధాన అర్చకులు వి.వి.అప్పలాచార్యులు, వి.వి.శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా పవిత్ర మాలికలను రావివలస గ్రామానికి చెందిన రంపా వెంకటరమణమూర్తి ప్రభావతి దంపతులు, సమర్పించారన్నారు. పూజా సామాగ్రితో పాటు శ్రీ స్వామి వారు అమ్మవార్లకు మరియు రుత్వి కులకు దీక్ష వస్త్రములను ఆవాల కన్నయ్య, సింహాచలమమ్మ దంపతులు, కోట ముర ళీధరరావు, శారద దంపతులు, సమర్పించడం జరిగిందని ఈవో సూర్యనారాయణ వెల్లడించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెడారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

### - ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 5: మేజర్ న్యూస్ :** అస్వస్థతకు గురైన కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆరాతీశారు. పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రి డిసిహెచ్ఎస్ నాగభూషణంతో పాటు కెజిహెచ్ సూపరింటెండెంట్ వాణితో చరవాణిలో మాట్లాడారు. బాలికల ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కెజిహెచ్‌కు తరలించిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరచాలని సూచించారు.

## రైస్ మిల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అలజంగి



**బలిజిపేట, సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ :** మండలం, నారాయణపురం గ్రామంలో వైసిపి కుటుంబీకులు మండల ప్రసాద్ ఇటీవల నూతనంగా నిర్మించిన రైస్ మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్వంఃపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పాల్గొని తన చేతులు మీదుగా పూజ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగినది. బలిజిపేట మండలం ప్రాంతంలో మరో భారీ రైస్ మిల్ ఏర్పాటు చేయడం శుభమని వ్యాపారం బాగా జరిగి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు వెంట పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాల, కళాశాలలకు

## మౌలిక వసతి సదుపాయాలు కల్పించండి

### - ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం డిమాండ్



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 5 (మేజర్ న్యూస్) :** మన్యం జిల్లాలో ఉన్న కురుపాం, భద్రగిరి, పీ.కోనవలస, కొమరాడ, గురుకుల పాఠశాలలు, కళాశాలలకు కనీస మౌలిక సదుపాయాలు లేక అక్కడ చదువుతున్న గిరిజన విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్, సింహాచలం,మణిశేశ్వరరావులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న అన్ని గురుకుల పాఠశాల మరియు కళాశాలకు చాలీచాలని తరగతి గదులు, మంచినీరు, బాత్ రూముల డార్మెంటరీలు వంటి సదుపాయం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురై మృత్యువాత పడుతున్నారని అన్నారు. వసతి గృహాలకు కనీస సదుపాయాలకు నిధులు కేటాయించి పై సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చెయ్యలే తప్ప అక్కడ పని చేస్తున్న చిరుద్యోగులు పై చర్యలేంటని ప్రశ్నిస్తున్నారు. గురుకులాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులపై అధికారులకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జిల్లాలో ఉన్న అన్ని గురుకుల పాఠశాల కళాశాలలకు కనీస మౌలిక సదుపాయాలు నిధులు కేటాయించాలనీ, మరణించిన విద్యార్థుల కుటుంబాలకు 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆయా గ్రామాల్లో పాఠశాల భవన నిర్మాణాలకు చర్యలు

**– మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు వెల్లడి**



**గరుగుబిల్లి, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** మండలంలోని సీమలవాని వలస, కారివలస గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు పక్కాభవనాలు నిర్మాణం చేపట్టేం దుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నా రు. ఈమేరకు ఆదివారం ఎంపీపీ రామారావు స్థానిక విలేకర్లకు పాఠ శాల భవనాల మంజూరుకు సంబం ధించిన వివరాలను తెలియజేశారు. శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమలవానివలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనం పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురవడంతో విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బంది లకు గురవుతున్న విషయమును గ్రామస్తులు తెలియజేశారన్నారు. అదే విధముగా చిలకాం పంచాయతీ పరిధిలోని కారివలస గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరు కోవడంతో పక్కా భవనాలు నిర్మాణం నిమిత్తం అవసరమైన చర్యలు చేప ట్టామని మండల పరిషత్ అధ్యక్షులు రామారావు తెలియజేశారు.మండ లంలోని దళాయివలస పంచాయతీ పరిధిలోని శివరాంపురం గ్రామంలో పాఠశాల అదనపు భవన నిర్మాణ ముకు నిధులు మంజూరయ్యాయని అయితే ప్రస్తుతం అదనపు భవనం అవసరం లేనందు వల్ల సీమలవాని వలస గ్రామంలో భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. సుంకి గ్రామంలో పాఠశాల ఆదనపు భవన నిర్మాణంకు నిధులు మంజూ రు అయినప్పటికీ ప్రస్తుతం అదనపు భవనం అవసరం లేనందువల్ల కారివలస గ్రామంలో భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేయడం జరిగిందని ఎంపీపీ ఉరిటి రామారావు తెలిపారు.మండ ల పరిధిలోని ఆయా గ్రామాల్లోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సౌకర్యా లు కల్పించడం జరుగుతుందని ఎంపీపీ రామారావు వెల్లడించారు.

## ప్రజలకిచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం

**అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు**



గరుగుబిల్లి ,అక్టోబర్ 5, మేజర్ న్యూస్:ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకుంటున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నా రు. మండల పరిధిలోని చిలకాము గ్రామంలో ఆదివారం మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రభుత్వం సంక్షేమ దిశగా మరో అడుగు వేయ డం జరిగిందని ఇప్పటికే పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వమని ఈనేపథ్యంలో ఆటో డ్రైవర్లకు అండగా నిలవాలనే ఉద్దే శంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి శ్రీకారం చుట్టి నేరుగా ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లో 15 వేల రూపాయలు నగదును జమ చేయ డం జరిగిందన్నారు.సంక్షేమము అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుతోనే సాధ్యమని పేర్కొన్నారు.సమర్థమైన నాయ కత్వం, ప్రణాళికాబద్ధమైన పాలన ఉంటే ఏరాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుందన్నారు.ఇందుకు కూటమి ప్రభుత్వమే నిలువెత్తు నిదర్శమని అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారా యణ వెల్లడించారు.దేశంలోని మరే రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్ద పేట వేయడం జరుగుతోందని తెలిపారు.స్త్రీ శక్తి పథకంలో ఇబ్బం దులు పడుతున్న ఆటో డ్రైవర్లకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆటో డ్రైవర్ల సేవలో పథకమును ప్రారం భించడం జరిగిందన్నారు.ఈ సమా వేశంలో మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల మృతి, వందమందికి పైగా ఆసుపత్రులలో చికిత్స

### గిరిజనశాఖ మంత్రి, ప్రభుత్వ విప్‌లు పరామర్శ చేయకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏమిటి?

### బాధ్యులైన అధికారులందరిని తక్షణమే సస్పెండ్ చేయాలి

### సీపీఐ, ఏఐటియుసి,ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, రైతుసంఘం, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్




**పార్వతీపురం, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** కురుపాం బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో కలుషిత నీరు త్రాగడం వలన వారం వ్యవధిలో ఇద్దరు గిరిజన విద్యార్థుల మృతి, 110మందికి పైగా గిరిజన విద్యార్థులు పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలోనూ, విశాఖపట్నం కెజిహెచ్ లో చికిత్స పొందుతున్న జిల్లాకు చెందిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిలు ఎందుకు పరామర్శ చేయలేదని సీపీఐ, ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, రైతుసంఘంలకు చెందిన జిల్లా నాయకులు కె.మన్మధరావు, ఆర్వీఎస్ కుమార్, బి.రవికుమార్, బుడితి అప్పల నాయుడు,దుర్గారావు,సింహాద్రి కిరణ్ కుమార్ తదితరులు ప్రశ్నిం చారు. వారంతా ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించి అనంతరం విలేకరితో మాట్లాడారు. ఈసంఘటనపై సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లతోనూ, కేజీహెచ్ వైద్యులతోనూ నేరుగామాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీచేశారని, జిల్లాకుచెందిన గిరిజన సంక్షేమశాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణి, కురుపాం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వవిప్,గిరిజన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిలు ఉండి ఇంతజరిగిన పాఠశాలనుగాని, జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రినిగాని ఇంతవరకు సందర్శించిన దాఖలాలు లేకపోవడం గమనార్హమన్నాడరు. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్పందించి ఆరాతేసి ఆదేశాలుజారీచేసిన, వారి బిడ్డలకు వారిస్వంతజిల్లాలో అనారోగ్యం వస్తే స్పందించకపోవడంలో ఉన్న ఆంతర్యమేమిటని ఆయా సంఘాలకు చెందిన నాయకులు, గిరిజన సంఘాల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తు న్నారు. మన్యంజిల్లాలోని కురుపాం నియోజక వర్గంలోని కురుపాంలోఉన్న గిరిజన సంక్షేమ బాలికలగురుకుల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు బాలికలు వారం రోజుల వ్యవధిలోనే మృత్యువాత పట్టడమేగాక, 120 మందికిపైగా విశాఖపట్నం కేజీహెచ్ లో, పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలోచేరి చికిత్స పొందుతున్నారు. ఏకకాలంలో ఈగురుకులపాఠశాలలో చదువుతున్న బాలికలు పచ్చకామెర్లు ,జ్వరాలు బారినపడటం ,వారంవ్యవదిలో ఇద్దరు విద్యార్థులు మృత్యుఒడికి చేరడంతో విద్యార్థులు ,వారితల్లిదండ్రులలో తామేమీ నేరం చేశాం... మా పిల్లలకే ఎందుకు ఈసమస్య ఎప్పుడు... ఎవరుప్రాణాలు ఎప్పుడూ గాలిలో కలసి పోతాయో అన్న భయంతో తీవ్ర మనోవేదనకు గురౌతున్నారన్నారు.

పాఠశాలలో కొరవడిన త్రాగునీరు, వసతి, సరిపడే మరుగుదొడ్లు, అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ,డార్మిటరీ లేకపోవడంతో విద్యార్థులు ఏకకాలంలో రోగాలు భారిన పడ్డారన్నది వాస్తవమే.పాఠశాలలో వైద్య సేవలు కూడా అంతంత మాత్రంగా ఉండటం, ఏకకాలంలో పచ్చ కామెర్లు వ్యాప్తి గుర్తించక పోవడం మరణాలకు మరో కారణం అని చెప్పకతప్పదు. ఈపాఠశాలలో 5వతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ 611మంది చదువుతుంటే వీరికి కేవలం 24గదులు మాత్రమే ఉన్నాయి. అందులో 16గదుల్లో తరగతులు ,వసతి రెండు ఒకేచోట నిర్వహిస్తున్న దుస్థితి నెలకొంది.మరుగుదొడ్లు కూడా అరకొర గానేఉన్నాయి, డార్మిటరీ ,కిచెన్ కూడా సౌకర్యవంతంగా లేవు.పాఠశాలలో త్రాగు నీరు ఆర్ ఓ ప్లాంట్ మరమ్మతులకు గురైన రెండు నెలల వరకూ పట్టించుకోకుండా వదిలి వేయటం వలన త్రాగునీరు, ఆహారం కాలుష్యం కావడంతో ఏకకాలంలో జ్వరాలు ,పచ్చ కామెర్లు ఇదిలాఉండగా ఇద్దరు గిరిజన విద్యార్థులు మృతి, 120మంది గిరిజనవిద్యార్థులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడానికి కారణమని తెలిపారు.జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, గిరిజన వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిలు ఇంతవరకు పాఠశాలనుగాని, పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని గాని, మృతి చెందిన గిరిజనుల తల్లిదండ్రులను గాని, చికిత్స పొందుతున్న గిరిజన పిల్లల తల్లిదండ్రులను గాని పరామర్శ చేయకపోవడం చాలా దురదృష్టకరమని వారంతా అన్నారు.కురుపాం గిరిజన రెసిడెన్షియల్ స్కూల్లో ఇద్దరు గిరిజన విద్యార్థులు మృతికి, 110 మంది గిరిజన విద్యార్థులు ఆసుపత్రి పాలవడానికి బాధ్యులైన అధికారులందరినీ తక్షణమే సస్పెండ్ చేయాలని కూడా వారంతా డిమాండ్ చేశారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**– గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు**







**గరుగుబిల్లి, అక్టోబర్ 5, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు.ఈసంద ర్భంగా చదవడం మాకిష్టం కార్యక్ర మంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.అనంత రం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు.పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాల యములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఇద్దరు గిరిజన విద్యార్థినిలు మృతి చెందడం బాధాకరం



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 5 (మేజర్ న్యూస్) :** కురుపాం గిరిజన గురుకుల బాలికల పాఠ శాలలో విద్యార్థినులు అయిదు రోజుల వ్యవదిలో పువ్వల అంజలీ, తోయక కల్పన అనారోగ్యంతో మృతి చెందడం బాధకరమని వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి అనుబంధ అధ్యక్షులు/ గుమ్మలక్ష్మీపురం మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొత్తాడ గౌరీ శంకర్రావు ఆవేదన వ్యక్తం చేశారు. కురుపాం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో, ఎప్పటినుండో గిరిజన సంఘ ప్రతి నిధులు, ప్రజాప్రతినిధులు ఏఎన్ఎంలను నియమించాలని కోరుకుంటున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఏఎన్ఎంలు ఉంటే ఈరోజు ఇంత పెద్ద సమస్య వచ్చేది కాదని ఆయన అన్నారు. ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు సమస్యలపై పోరాటం చేస్తూ విద్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కృషి చేస్తే వారిని పాఠశాలలోకి అనుమతులను అడ్డుకోవడం అన్యాయం అన్నారు. కురుపాం పాఠశాలతో పాటుగా జిల్లాలో అన్ని పాఠశా లలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించి గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.సమస్య తెలిసిన వెంటనే మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి పాఠశాలకు చేరుకొని మౌలిక వసతులు, అనారోగ్యానికి గల కారణాలను బయట పెట్టడంతో అప్పుడు స్కూల్ సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తెలియ జేశారని, లేదంటే ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసి ఉండేవని ఆవేదన వ్యక్తం చేశారు. హుటాహుటిన జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి స్పందించి యుద్ధ ప్రాతిపదికన 611 మంది విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందే విధంగా చొరవ చూపించడం హర్షణీయమని ఈ సందర్భంగా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ కేజిహెచ్‌లో, జిల్లా కేంద్ర ఆసు పత్రిలో వైద్యం పొందుతున్న మిగిలిన విధార్థినిలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## విజయవాడ ఫ్యాప్టో పోరుబాట ధర్నా విజయవంతం చేయాలి




**శ్రీకాకుళం, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక( ఫ్యాప్టో) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న విజయవాడలో జరిగే పోరుబాట ధర్నా కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయండి. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీకాకుళంలోని ఎన్జీవో హోమ్ లో శ్రీకాకుళం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బమ్మిడి శ్రీరామ మూర్తి అధ్యక్షతన ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఉపాధ్యాయుల సమస్యలైనటువంటి బోధన బోధనేతర, ఆర్థిక ఆర్థికేతర సమస్యలపై ఫ్యాప్టో భాగస్వామి సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులకు వివరించి ప్రతీ మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాం నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులను సంసిద్ధం చేసి విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరిగే పోరుబాట ధర్నా కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని ఫ్యాప్టో చైర్మన్ బమ్మిడి శ్రీరామ్మూర్తి కోరారు. ధర్నా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధం చేయడం జరిగిందని ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం తెలియజేసిందని ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ప్రతాప్ కుమార్ తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 14 నెలలు కావస్తున్నప్పటికీ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు గాని, 12వ పి.ఆర్.సి ఏర్పాటు చేయడం గానీ, నాలుగు డీఏలు పెండింగ్ లో ఉంచడం గాని, కరోనాకాలంలో మరణించిన ఉపాధ్యాయుల పిల్లలకు నేటికీ కారుణ్య నియామకాలు జరపకపోవడం, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లుల విషయంలో సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో, అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ లో పెట్టి యాప్ల భారం తగ్గించే భ్రమ ఉపాధ్యాయులకు కల్పించి ఒత్తిడికి గురి చేయడం, అసెస్మెంట్ పుస్తకాల పని భారం పెంచడం, సిపిఎస్ జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు మెమో నెంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయడం వంటి మొదలగు సమస్యలన్నింటినీ పరిష్కరించుటకు శ్రీకాకుళం జిల్లా నుంచి ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున విజయవాడలో జరిగే పోరుబాట ధర్నా కార్యక్రమం కి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్( 1938 )వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్(257) రామ్మోహన్, ఎస్ టి యు, గురుగుబెల్లి రమణ , బి టి ఏ ( బహుజన టీచర్స్ అసోసియేషన్ ) సీర రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## వరద ప్రాంతాలను పర్యటించిన వైసీపీ నేతలు



**కొత్తూరు, అక్టోబర్ 05, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో వంశధార వరద ప్రాంతాలను కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆరువేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అధికార్లు ప్రకటించారని, దానికంటే ఎక్కువ నష్టం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లో ఎకరానికి 165 రూపాయలు క్రాఫ్ ఇన్సూరెన్స్ చెల్లించే వారని, ప్రస్తుతం నష్టపరిహారం, ఇన్సూరెన్స్ ఇస్తుందా లేదా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.టీ డి పి ప్రభుత్వం లో రైతు భరోసా, విత్తనాలు, ఎరువులు,సకాలంలో అందజేయడం లో ప్రభుత్వం విఫలం మైందని,వరదలకు ముంపుకు గురైతే ఎకరానికి 0 వేలు , పాక్షికంగా నష్టపోతే ఇరవై ఐదు వేల రూపాయలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు యర్లంకి ధర్మారావు, శిమ్మ మధు,కృష్ణమోహన్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కోసమే డిజిటల్ బుక్

– ధర్మాన కృష్ణ చైతన్య

**నరసన్నపేట, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం పెద్ద బొరిగివలస – చిన్న బొరిగివలస క్లస్టర్ పరిధి పెద్ద బొరిగివలస గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తలతో కృష్ణచైతన్య కార్యక్రమం లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరిగిన డిజిటల్ బుక్ లో అప్లోడ్ చేయాలని తద్వారా మన ప్రభుత్వం రాగానే తగు చర్యలు చేపడతామని సూచించారు . ప్రతి గ్రామాల్లో ఏడు కమిటీలు వేయాలని గ్రామ , యువజన, రైతు, మహిళ, బీసీ ,ఎస్సీ, సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న,మండల అధ్యక్షులు లుకలాపు రవి, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, సర్పంచ్ కనపల శేఖర్ రావు,పొన్నాన ప్రసాద్ , మండల ఉప అధ్యక్షులు , క్లస్టర్ ఇంచార్జ్ నేతింటి రాజేశ్వరరావు, తంగుడు జోగారావు , పొన్నాన దాలినాయుడు , రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్, మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు .




## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి



**అరకులోయ, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం అరకు లోయలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 6,7వ తేదీలలో నిర్వహించనున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) రెండో మహాసభలను జయప్రదం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, మండలశాఖ సిఐటియు కన్వీనర్ భగత్ రామ్ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన కరపత్రాలను అరకులోయ, సుంకరమెట్ట,ఎండపల్లివలస, అరుకు,దుంబ్రిగుడ, కించమండ తదితర ప్రాంతాల్లో వారు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ భగత్ రామ్ విలేకరులతో మాట్లాడుతూ ఈ మహాసభలలో అన్ని శాఖల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.వరుసగా రెండు రోజులపాటు జరిగే సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించినట్టు వారు చెప్పారు.మహాసభల ప్రారంభం రోజు పెద్ద ఎత్తున ప్రదర్శనతో పాటు బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. రెండో రోజు స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం వద్ద నిర్వహించనున్న అంతర్గత సమావేశంలో కనీస వేతనం అమలు,ఉద్యోగ భద్రత తదితర వంటి సమస్యలపై చర్చించి,భవిష్యత్ కార్యాచరణ పథకాన్ని రూపొందించి పోరాటాలను ఉధృతం చేస్తామని వారు తెలిపారు.బహిరంగ సభలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు పాల్గొని ప్రసంగిస్తారన్నారు.సిఐటియు రెండో మహాసభలకు వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఉమామహేశ్వరరావు,భగత్ రామ్ తెలిపారు.

## ఉత్తమ కరస్పాండెంట్ గా శ్రీనివాసరావు



**నరసన్నపేట, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** విజయవాడలో ఆదివారం నిర్వహించిన అప్సా రాష్ట్ర సమావేశంలో నరసన్నపేట గీతాంజలి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ రాజమహంతి శ్రీనివాసరావు నియోజకవర్గ ఉత్తమ కరస్పాండెంట్ గా అవార్డును, గౌరవ సన్మానాన్ని అప్సా రాష్ట్ర కార్యవర్గ సభ్యులచే అందుకున్నారు. అప్సా అధ్వర్యంలో రాష్ట్ర ఐకానిక్ అవార్డ్ ఫంక్షన్లో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ గౌరవ సత్కారాన్ని శ్రీనివాసరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అప్సా ప్రతినిధులతో పాటు నరసన్నపేట నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట గీతాంజలి పబ్లిక్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపల్ బి. కోటేశ్వరరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కరస్పాండెంట్ శ్రీనివాసరావుని ప్రత్యేకంగా అభినందించారు.

## అక్టోబర్ 10న మెగా జాబ్ మేళా

**శ్రీకాకుళం, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 10న శ్రీకాకుళం అభ్యుదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న ఈ మేళాలో ఏపిఎన్ హెల్త్ కేర్, కాన్సెంట్రిక్స్, అరబిందో, కియా మోటార్స్, హెట్రో, స్పైడర్, టాటా ఎలక్ట్రానిక్స్ తదితర 18 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని వెయ్యికి పైగా ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నాయని ఆయన వివరించారు. ఎస్ఎస్సీ నుండి డిగ్రీ వరకు చదివిన 18 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా %ఖుఅజుాబఅఋఎ.ఖజుా.గ్రజ.అఅ%లో రిజిస్ట్రేషన్ చేసుకుని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ప్రతులు, ఫోటోలతో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని, ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ ను 9704960160, 6301045132 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు

## కొత్తూరు లో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

**కొత్తూరు, అక్టోబర్ 05, మేజర్‌న్యూస్:** కొత్తూరు లో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు గా బాధ్యలు చేపట్టిన తర్వాత పాఠశాల అభివృద్ధికి, విద్యాప్రమాణాలు పెంపుదల కు కృషి చేసినందుకు పాఠశాల లో జరిగిన ఒక కార్యక్రమం లో హెచ్ యం వై గోవిందరావుకు సన్మానించారు. అదేవిధం గా పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు వై గోపాలదాసు నాయుడు, కొత్తూరు మండల విద్యాశాఖధికారి 2 శ్రీనివాసరావును చారిటబుల్ ట్రస్ట్ అధినేత రామరాజు దుస్సాలువతో కప్పి సన్మానించారు.



# వైద్య శిబిరానికి విశేష స్పందన

**- ముఖ్య అతిథిగా యువ నాయకులు బగ్గు సునీల్.**

**- విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ ఆర్కిటెక్చర్ డబ్బీర్ కిషోర్ చంద్ర పట్నాయక్**



**నరసన్నపేట, అక్టోబరు 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన త్రిలోక గూడచారి పత్రిక ఎడిటర్ జయవర్ధన్ ఆధ్వర్యంలో నరసన్నపేట నియోజకవర్గం లో గల నాలుగు మండలాలు పోలాకి, నరసన్నపేట జలుమూరు, సారవకోట నుండి జర్నలిస్టులు , నరసన్నపేట మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు రాగోలు జేమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో నేతాజీ వీధిలో విజ్ఞాన విద్యానికేతన్ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా అతిథులు బగ్గు సునీల్, డబ్బీరు .కిషోర్ చంద్ర పట్నాయక్ లు పాఠశాల ప్రాంగణంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం యువ నాయకులు బగ్గు సునీల్ మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబ సభ్యులకు, ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం పెట్టడం గొప్ప విషయం అని తెలిపారు. వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన ఈసీజీ, టుడిఎకో, షుగరు, బిపి టెస్టులు ఎంతో ఖర్చుతో కూడుకున్నవని, వాటిని రాగోలు జేమ్స్ వారు ఉచితంగా అందించడంతో వారికి అభినందనలు తెలియజేశారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు జర్నలిస్టులు కష్టపడతారని, నేటి సమాజంలో నాయకులు ,అధికారులు ను సామాజిక బాధ్యత కలిగిన వార్తలు రాయడం ద్వారా జాగృతం చేసిన వాళ్ళు అవుతారని తెలిపారు. విలువలు కలిగిన సమాజ నిర్మాణంలో జర్నలిస్టు పాత్ర ముందు ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగ పాల్గొన్న డబ్బీర్ కిషోర్ చంద్ర పట్నాయక్ మాట్లాడుతూ మీడియా సమాజానికి నాలుగో పిల్లర్ గా పనిచేస్తుందని ఒక కలం కొన్ని వేల మంది జీవితాల్లో సంతోషం నింపుతుందని తెలిపారు. పాత్రికేయులు సామాజిక స్పృహతో ఏర్పాటు చేయడం గొప్ప విషయమని తెలిపారు. రాజకీయ నాయకులకు అధికారులకు మీడియా ప్రతినిధులుగా వారధిగా పని చేస్తారని, మీడియా ప్రతినిధులు బాధ్యతతో విధులు నిర్వహిస్తారని వారు సేవలు వెలకట్టలేనివని తెలిపారు. నరసన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట చంద్రమోహన్ దేవ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగు మండలాల జర్నలిస్టు కుటుంబాలకు ప్రైవేటు టీచర్స్ కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషం గా ఉందని తెలిపారు. పత్రికా రంగంలో ఎన్నో సంవత్సరాలగా పని చేస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ నిరంతర కార్మికుడిగా మీడియా ప్రతినిధులు పనిచేస్తారని తెలిపారు. విజ్ఞాన విద్యానికేతన్ ప్రిన్సిపల్ బాడాన.నారాయణరావు, విజ్ఞాన్ విద్యానికేతన్ డైరెక్టర్ కలివరపు రామకృష్ణ, రవీంద్ర భారతి ప్రిన్సిపల్ ధర్మాన వాసుదేవ్ మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలను ఎత్తి చూపించే మీడియా ప్రతినిధులు తాము చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ తో పాటు వారి కుటుంబ సభ్యులను భాగస్వామ్య చేయడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ హాస్పిటల్ డాక్టర్లు,టెక్నీసులతో పాటు ఏజీఎం నారాయణరావు, పారసిల్లి సర్పంచ్ డబ్బీరు.కిరణ్ పట్నాయక్ పి.ఆర్.ఓ శంకర్, బారికి గోపాలకృష్ణ, భాషా గణేష్, వైశ్య రాజు కేశవరాజు, లాడి కాశి, వివిధ పాఠశాలల ప్రిన్సిపల్లు రమేష్, అసిరి నాయుడు, వెలమల భాస్కరరావు మిగిలిన మండలాల జర్నలిస్టులు, మండలంలో ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలినాటి వెలమ కార్పొరేషన్ ప్రకటించండి



**శ్రీకాకుళం, అక్టోబరు 5, మేజర్‌న్యూస్:** పోలినాటి వెలమ కులస్తులకు పోలినాటి వెలమ బీసీ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ లను ఇంతవరకు ప్రకటించకపోవడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు మన్మథరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శ్రీకాకుళం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైసిపి ప్రభుత్వం కూడా తమ కులానికి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లను ప్రకటించి న్యాయం చేసిందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తయినప్పటికీ తమ కులానికి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ లను ప్రకటించకపోవడం అన్యాయం అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి శ్రీకాకుళం జిల్లాలో పెద్ద సామాజిక వర్గంగా గుర్తింపు పొందిన తమ కులానికి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ లను ప్రకటించి న్యాయం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

# లోతుగెడ్డ వంతెన కు పొంచి ఉన్న ప్రమాదం



**చింతపల్లి, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** చింతపల్లి, పాడేరు ప్రధాన రహదారి లో లోతుగెడ్డ వంతెన కోతకు గురి కావడంతో ప్రయాణం భయం భయం గా మారిందని, ఈ మేరకు ఉన్నతా ధికారులు దృష్టి సారించి, వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవా లనిఈ ప్రాంతీయులు కోరుతున్నారు. చింతపల్లి నుంచి చౌడుపల్లి మీదుగా పాడేరు వెళ్లేందుకు కిలో మీటర్లు తో పాటు సమయం కూడా తగ్గుతాదని భావించినప్పటికీ, చింతపల్లి చౌడుపల్లి గ్రామాల మధ్య స్మశాన వాటిక వద్ద కల్వర్టు కోతకు గురవుతూ వాహనాలకు పెను ముప్పుగా తయారైంది. అదే విధంగా లోతుగెడ్డ, అన్నవరం గ్రామాల మధ్య ఉన్న లోతుగెడ్డ వంతెన కు కూడా ప్రమాదం పొంచి ఉంది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వంతెనకు అధిక వర్షాల వలన పై నుంచి వస్తున్న వరద ప్రవాహం వంతెనకు ఇరువైపుల ఉన్న గట్లు కోతకు గురికావడంతో వంతెనకు ప్రమాదం పొంచి ఉంది. చింతపల్లి నుంచి అటు లోతుగెడ్డ జంక్షన్ వైపు, అదేవిధంగా చింతపల్లి నుంచి చౌడుపల్లి, చెరు కుంపాకల వైపు నుంచి ఈ వంతెన మీదుగా పాడేరు, అరకు, పెద బయలు తదితర ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసులు తిరుగుతున్నాయి. అదే క్రమం లో ఇతర ప్రైవేటు వాహనా లైన లారీలు,వ్యాన్ లు, అధిక సంఖ్యలో జీపులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు తిరుగు తుంటాయి. అటువంటి ఈ మార్గాల లోని ప్రధాన రహదారిలో ఉన్న కల్వర్టులు, వంతెనల వద్ద గట్లు కోతకు గురి కావడంతో ,ప్రమాదం పొంచి ఉంది అంతేగాక చింతపల్లి నుండి చౌడు పల్లి, చెరుకుంపాకల మీదుగా తిరిగే వాహనాలకు చింతపల్లి, చౌడుపల్లి గ్రామాల మధ్య స్మశాన వాటిక వద్ద కోతకు గురవుతున్న కల్వర్ట్ వలన కూడా ప్రమాదం సంభవించే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంతీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి స్మశాన వాటిక చెంత కోతకు గురవుతున్న కల్వర్టు, అదే విధంగా లోతుగెడ్డ వంతెన లను పునర్ నిర్మించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# అధ్వాన్న రహదారుల అభివృద్ధి కి చర్యలు తీసుకోండి

**- రహదారుల నిర్మాణం చేపట్ట కపోతే ప్రజల భాగస్వామ్యం తో ఆమరణ దీక్షలు చేపడతాం**

**- ఎంపీపీ లు అనూష దేవి, బోయిన కుమారి, చింతపల్లి జడ్పిటిసి బాలయ్య**





**చింతపల్లి, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** గూడెం కొత్తవీధి మండలం ఆర్ వి .నగర్ గ్రామం నుంచి పాలగెడ్డ వరకు గల అంత రాష్ట్ర రహదారి నిర్మాణాన్ని, అదే క్రమంలో ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలకు సంబంధించిన వందలాది గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉన్న లోతుగెడ్డ - బలపం - కోరుకొండ రహదారుల నిర్మాణాన్ని చేపట్టకుంటే, ప్రజల భాగస్వామ్యం తో ఆమరణ నిరాహార దీక్షలు చేసేందుకు వెనుకాడబోమని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాల య్య, జీకే వీధి ఎంపీపీ బోయి న కుమారి లు అన్నారు. శనివారం జరిగిన ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా పరిష త్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర లను కలసి రహదారుల సమస్య పై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భం గా ఆర్ వి నగర్ నుండి పాలగెడ్డ వరకు గల అంతర్ రాష్ట్ర రహదారి మరియు లోతుగెడ్డ నుండి కోరుకొండ రహదారులు అధ్వానంగా ఉండడంపై నిరసన తెలిపిన వారు మాట్లాడుతూ ఆర్ వి నగర్ నుండి పాలగెడ్డ వరకు అంతరాష్ట్ర రహదారులు పూర్తిగా గుంతలమయం గా తయారైందని, ఈ సమస్య పై అల్లూరి జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులకు ఏన్నిసా ర్లు విన్నవించినా పట్టించుకునే ధాఖాలాలు కనబడడటం లేద నీ, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ముందు పెట్టడం జరిగింద న్నారు. నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన రహదారి అని, ఈ రహదారి గుండా ప్రతీరోజూ అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించుతున్నా యని అటువంటి రహదారిని అభివృద్ధి పరచడం (బాగుచే యడం) లో అధికారుల నిర్ల క్ష్యం పూర్తిగా కనిపిస్తుందన్నా రు. ఈ రహదారి మీదుగా అనే క మంది భక్తులు నిత్యం దార కొండ ధారాలమ్మ అమ్మవారి ని, భద్రాచలం శ్రీ సీతారాముల వారి దర్శనానికి భక్తులు వంద ల సంఖ్యలో ప్రయాణిస్తుంటా రని, అన్నారు. అదేవిధంగా చింతపల్లి మండలంలో లోతు గెడ్డ నుండి కోరుకొండ గ్రామం వరకు గల రహదారి పూర్తిగా పాడైందనీ ఈ రహదారి గుండా చింతపల్లి, గూడెం కొత్త వీధి మండలాలకు సంబంధించిన గ్రామాల ప్రజలే గాక, ఒరిస్సా రాష్ట్రానికి చెంది న అనేక గ్రామాల ప్రజలు ప్రయాణం సాగిస్తూ ఉంటారనీ, మండలంలోని బలపం పంచా యతీ కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమి త్తం రోగులు రావలసిన పరిస్థి తి ఉందన్నారు. రహదారి సౌకర్యం సక్రమంగా లేక అంబులెన్సు కూడా తిరగలేనీ పరిస్థితి ఉందనీ వాపోయారు. ఇప్పటికైనా కూటమి ప్రభు త్వాలు, అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సహా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి ఈ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరుచేసి త్వరి తగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని లేని పక్షంలో ప్రజల భాగస్వామ్యంతో అమరణ దీక్షలు చేయడానికి కూడా వెనుకాడబోమని ఈ సందర్భం గా వారు అన్నారు.

# అందరి ఆమోదంతోనే ఎయిర్ పోర్ట్ కి ముందడుగు

**– ఎయిర్ పోర్టు నిర్మాణంతో మారనున్న ఈ ప్రాంత రూపురేఖలు**

**– అపోహలు వీడి సర్వే బృందాలకు సహకరించాలి.**

**: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.**



**పలాస, అక్టోబరు 5, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలంలో ప్రతిపాదిత విమానాశ్రయం నిర్మాణానికి అందరి ఆమోదయోగ్యంతోనే ముందడుగు వేస్తామని,అపోహలను నమ్మకుండా పూర్తి విశ్వాసంతో సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పై పలాస రైల్వే ఫంక్షన్ హాల్లో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు.కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి తో కలిసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానాశ్రయం నిర్మాణం వలన అనుసంధానంగా పరిశ్రమలు,మౌలిక వసతులు అభివృద్ధి చెందుతాయని,ఈ ప్రాంతం అభివృద్ధి చెంది భావితరాల భవిష్యత్తుకు బంగారబాట వేయవచ్చని తెలిపారు.ఎయిర్ పోర్ట్ నిర్మాణం వలన పొల్యూషన్ ప్రభావం ఉంటుందన్న అపోహలు సృష్టిస్తున్నారని,అపోహలను నమ్మి ఆందోళన చెందవద్దని అటువంటి పరిస్థితులు ఎక్కడా లేవని అన్నారు. సంతబొమ్మాలి మండలం మూలపేట పోర్టు నిర్మాణం వల్ల తక్కువ ధరలు పలికిన భూములు ప్రస్తుత భూముల ధర ఆకాశానికి అంటాయన్నారు.వెనుకబడిన జిల్లా పేరును రూపుమాపడానికి ఇటువంటి ప్రతిష్టాత్మక ఎయిర్ పోర్ట్ నిర్మాణ ప్రాజెక్టును అందరూ ఏకతాటిగా స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు.రెవిన్యూ అధికారులు బృందాలుగా గ్రామాలకు వస్తారని ఎయిర్పోర్ట్ ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరం,ప్రభుత్వ భూమి,ప్రైవేటు భూమి ఎంత ఉన్నది క్షేత్రస్థాయిలో ప్రాథమిక అంచనాకి సర్వే నిర్వహిస్తారని ప్రజలు సహకరించాలని కోరారు. సర్వే అనంతరం ప్రణాళికాబద్ధంగా ఎంత మేర భూముల అవసరమో గ్రామ సభలు నిర్వహించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఏ ఒక్కరికి అన్యాయం చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎయిర్పోర్ట్ నిర్మాణం వలన ఏ గ్రామం కూడా పోవడం లేదని, ఆందోళన చందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. 2013 భూ చట్టం ప్రకారం రైతుల నుండి భూసేకరణ చేయడం జరుగుతుందని, ప్రజాభిప్రాయాలను తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు వీలైనంత లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పలాస శాసనసభ్యులు గౌతు శిరీష, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,జిల్లా ట్రైనీ సహాయ కలెక్టర్ దొనక పృథ్వీ రాజ్,ఆర్డీఓ జి.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్టివలస లో ఆర్.ఎస్.ఎస్.వందేళ్ల పండగ



**తగరపువలస, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** స్థానిక చిట్టివలస సామాజిక భవనంలో ఆదివారం స్వయంసేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖనగర ప్రచారకులు తమ్మిన నర్సింగ్ రావు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో తమ్మిన నర్సింగరావు మాట్లాడుతూ కార్యక్రమం యొక్కముఖ్య ఉద్దేశం 1925లో విజయదశమినాడు డాక్టర్ హెగ్డే వార్ ఈ సంఘం స్థాపించి నేటికి వంద సంవత్సరాలు అయ్యిందని చెప్పారు. ఆర్ఎస్ఎస్ సంఘం అనేక ఆటుపోటులను ఎదుర్కొందని, దేశం కోసం అన్ని విధాల ముందుంటుందని, దేశం కోసం ఎంతోమంది వారి జీవితాలను సంఘం తరఫున త్యాగం చేశారని , ఎమర్జెన్సీ టైంలో కూడా లక్ష 30 వేల మంది సంఘ సభ్యులను అరెస్టు చేసి అనేక నెలలు జైలులోనే జీవితం గడిపారని ఆయన గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రపంచంలో భారత్ ను ఒక విశ్వ గురువుగా చూడాలని, అందరం ప్రయత్నిస్తున్నామనిఅన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి నుండి భీమిలి నియోజకవర్గం కన్వీనర్ జీరు వెంకట కైలాస్ రెడ్డి, తగరపువలస మండల బిజెపి అధ్యక్షుడు చిల్లా. త్రినాధ్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీలు ఎం. నాగర్జునరెడ్డి ,అయినాడా మాధవ్, వైస్ ప్రెసిడెంట్ పంపాన సుబ్రహ్మణ్యం, సెక్రటరీలు రామకృష్ణ, చిల్లా.గణేష్,చిల్లా. ఆదినారాయణ, బిజెపి నాయకులు కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ నుండి దుక్క. అప్పలరాజు, తమ్మిన. ఈశ్వర్, సునీల్, మాతృమూర్తులు, పిల్లలు పెద్దలుపెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కోట దుర్గ అమ్మవారి తీరు వీధి మహొత్సవం



**పాలకొండ, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** పాలకొండ ప్రజల ఇలవేల్పు, కళింగాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ కోటదుర్గమ్మ తల్లి దసరా ఉత్సవాలు విజయదశమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం తుఫాను కారణంగా జరగకపోవడంతో నేడు ఉత్సవాల ముగింపు సందర్భంగా కోటదుర్గమ్మ తిరువీధి శోభాయాత్ర ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస బ్యాండ్ పార్టీ పొట్లి వారు మధురమైన సంగీతం అందించగా, సాంప్రదాయ బద్ధంగా బల్ల వేషాలు, కోలాటాలు, గిరిజన నృత్యాలు, సాము గరిడీలు, మంగళ వాయిద్యాలు వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చాయి. వేద మంత్రాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ, అర్చకులు మణీల శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధులలో ఊరేగింపుగా తల్లిని భక్తులు దర్శించుకున్నారు. పాలకొండ డిఏస్పీ ఎం. రాంబాబు ఆధ్వర్యంలో సిఐ ప్రసాద రావు, ఎస్సై ప్రయెగా మూర్తి ఎటువంటి ఆవాంచనీయ సంఘటన లు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించేందుకు పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రీశ్రీశ్రీ కోటదుర్గ అమ్మవారి దేవస్థానం ఆలయ ఈవో వి.వి. సూర్యనారాయణ పర్యవేక్షణలో, స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో, ఉత్సవ కమిటీ సభ్యులు పల్లా కొండలరావు, గంట సంతోష్ కుమార్, గ్రామ పెద్దలు, భక్తులు, సమన్వయంతో శోభాయాత్ర విజయవంతంగా ముగిసింది.

# బాధ్యతతో కొత్త టీచర్లు విధులు నిర్వర్తించాలి

**: ఆర్జేడి విజయభాస్కర్**



**అరకులోయ, అక్టోబర్ 5, మేజర్‌న్యూస్:** మెగా డీఎస్సీ 2025లో ఎంపికైన కొత్త ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్ జె డి)కె.విజయభాస్కర్ అన్నారు. మండలంలోని మాడగడ పంచాయతీకి చెందిన బోసుబెడ గ్రామ గుడ్ మార్నింగ్ రిసార్ట్స్ లో మెగా డీఎస్సీ 2025 వ సంవత్సరంలో ఎంపికైన కొత్త ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆయన ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ ఆర్జేడి కె.విజయభాస్కర్ కొత్త ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని చేపడుతున్న మెగా డీఎస్సీ అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నూతన ఉపాధ్యాయులు సమాజంలో గౌరవప్రదంగా మెలిగి,సకాలంలో సక్రమంగా పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన చేయాలన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలపై బోధించడమే కాకుండా నైతిక విలువలు,జీవన నైపుణ్యాలపై కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈనెల మూడో తేదీ నుంచి విద్యా బోధనకు సంబంధించిన పలు అంశాలపై శిక్షణ పొందుతున్న కొత్త ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం జాయినింగ్ ఆర్డర్స్ జారీ చేస్తామని ఆయన తెలిపారు.మొదటి విడత కింద స్థానిక గుడ్ మార్నింగ్ రిసార్ట్స్ లో 200 మంది కొత్త ఉపాధ్యాయులకు వరుసగా ఎనిమిది రోజులపాటు ఈనెల 10వ తేదీ వరకు శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు.వీరికి మరో విడత ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు శిక్షణ తరగతులు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ మేరకు కొత్త ఉపాధ్యాయులు శిక్షణా తరగతులను సద్వినియోగపరుచుకోవాలని ఆర్ జె డి కె.విజయభాస్కర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిక్షణా తరగతుల పరిశీలకులు బి.రాజుబాబు,ఏ ఎంఓ భాస్కరరావు,కోర్సు డైరెక్టర్ పి.భారతిరత్నం, అరకులోయ,అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల విద్యాశాఖాధికారులు వంతల. త్రినాధరావు,బాలాజీ,బి.బి. నాగేశ్వరరావు,శెట్టి.సుందర రావు,గెన్ను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి 1980 బ్యాచ్ గెట్ టుగెదర్



**అచ్చుతాపురం, అక్టోబర్ 5, మాజీర్‌న్యూస్:** ఎస్ఎస్సి 1980 బ్యాచ్ ఎవ్వరి ఇయర్ గెట్ టుగెదర్ జరుపుకోవడం 30 సంవత్సరాల నుండి జరుగుతున్నది .ఈసారి రిటైరైన ఎంప్లాయిస్ కి సన్మానం చేయడం జరిగినది. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా 30 సంవత్సరాలుగా పైపడే గెట్ టుగెదర్ జరుపుకుంటున్నాము .అలాగే ప్రతి సంవత్సరం మాలోరిటైర్ అయిన ఎంప్లాయిస్ కి సన్మానం చేయటం జరుగుతున్నది .ప్రతి సంవత్సరం అక్టోబర్ మొదటి ఆదివారం రోజు కంపల్సరిగా మా బ్యాచ్ మొత్తం 90% హాజరు కావడం జరుగుతున్నది .బాల్య మిత్రులందరికీ కలిసి ఈ సంవత్సరంలో మాలో జరిగిన విషయములన్నీ చర్చించుకోవడం అలాగే ఫ్యామిలీ విషయాలు కూడా మనసు విప్పి మాట్లాడుకోవడం జరుగుతున్నది .ఇది మాకు ఎంతో ఆనందదాయకంగా ఉండటమే కాక అందరం కలిసి మెలిసి ఆనందంగా ఈ రోజంతా గడపటం మాకు ఎంతో ఆనందదాయకంగా ఉండడమే కాక హ్యాపీగా కూడా అనిపిస్తుంది ఇలాగే ప్రతి సంవత్సరం కలిసిమెలిసి ఉండాలని మేమందరం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ సంవత్సరం మన అచ్యుతాపురం దగ్గర ఉన్న చోట పిల్లమ్మ తల్లి గుడి దగ్గర మా గెట్ టుగెదర్ జరుపుకోవడం జరిగింది.